తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 319 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | మంగళవారం 02.06.2026 | పేజీలు : 12 | వెల : 6/-

నీటి వాటా దక్కించుకోండి..

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

- పొరుగు రాష్ట్రాలతో జల చర్చలు.. యుద్ధప్రాతిపదికన డ్యామ్‌ల మరమ్మతులు
- వాతావరణానికి అనుగుణంగా సాగు.. ఏఐ టెక్నాలజీతో రైతులకు అవగాహన
- విపత్తుల వేళ తక్షణ స్పందన.. సహాయక చర్యలు, మరమ్మతులకు రూ.1000 కోట్లు

విజేత, హైదరాబాద్, జూన్ 01 : ఎల్ నినో ప్రభావంతో తలెత్తే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. సచివాలయంలో వ్యవసాయ, నీటిపారుదల, ఇతర కీలక శాఖలతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో మాట్లాడుతూ.. కృష్ణా, గోదావరి జలాల్లో ప్రొరేటా ప్రకారం తెలంగాణ వాటా దక్కేలా మహారాష్ట్ర, కర్ణాటకలతో ముందుగానే చర్చలు జరపాలని ఆదేశించారు. అవసరమైతే మహారాష్ట్రకు విద్యుత్ అందించి కోయనా డ్యామ్ నీటిని తీసుకునే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలోని అన్ని డ్యామ్ ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనాలకు అనుగుణంగా తక్కువ నీటితో ...

2

పవన్ సభకు అనుమతి నిరాకరణ

- తీవ్రంగా స్పందించిన జనసేన పార్టీ

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు జనసేన సభకు అనుమతి నిరాకరణ
- పార్కింగ్ సమస్యను కూడా ఓ కారణంగా చూపి కార్యక్రమానికి బ్రేకులు
- ప్రభుత్వ నిర్ణయం అర్థరహితమంటూ జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం
- నిత్యం కార్యక్రమాలు జరిగే చోట తమకే ఎందుకు అడ్డంకులని ప్రశ్న
- కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అనుమతి ఇవ్వలేదని పార్టీ ఆరోపణ

విజేత, హైదరాబాద్ : తెలంగాణలో పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ చర్య పూర్తిగా అర్థరహితమని, రాజకీయ దురుద్దేశంతోనే తమ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని పార్టీ వర్గాలు ఆరోపించాయి. వివరాల్లోకి వెళితే, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ - జనసేన సాధక్ సమ్మేళనం' పేరిట ఓ ఇండోర్ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2000 మంది పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో ఈ సమావేశం తలపెట్టారు. రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం వంటి అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అయితే, పార్కింగ్ సమస్యను కారణంగా చూపుతూ ప్రభుత్వం ఈ సభకు అనుమతి నిరాకరించింది. ఈ నిర్ణయాన్ని జనసేన తీవ్రంగా తప్పుబట్టింది. నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ సమావేశాలు జరిగే సంధ్య కన్వెన్షన్‌లో, కేవలం తమ కార్యక్రమానికే పార్కింగ్ సమస్యను కారణంగా చూపడం సహేతుకం కాదని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల వివాదం ముగిసిపోయిన అధ్యాయమని, ఆయనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారని జనసేన గుర్తుచేసింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఉండబోవని స్వయంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారని వెల్లడించింది. అయినప్పటికీ, ఆ వ్యవహారాన్ని సాకుగా చూపి సభను అడ్డుకోవడం సరికాదని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

ఆన్‌లైన్ 'నీట్'కు సుప్రీం నో..

ముందుగా నిర్ణయించినట్లే ఓఎంఆర్ విధానంలో రీ-టెస్ట్!

- ఆఖరి నిమిషంలో మార్పులు సాధ్యం కాదన్న ధర్మాసనం.. జులైలో తదుపరి విచారణ
- పేపర్ లీక్ ఆరోపణలతో మే 3 నాటి పరీక్ష రద్దు.. ముమ్మరంగా సాగుతున్న సీబీఐ దర్యాప్తు
- జూన్ 21న కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో రీ-టెస్ట్‌కు సిద్ధమైన ఎన్‌టీఏ

2

హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం

- క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!

- హైదరాబాద్‌లో జనసేన 'నవనిర్మాణ సభ'
- తెలంగాణ ఏర్పాటును పవన్ తీవ్రంగా వ్యతిరేకించారన్న పొన్నం
- హైదరాబాద్‌లోనే పవన్ ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్న

విజేత , హైదరాబాద్, మే 24 : హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ...

2

సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం

2

ఏపీ సహా వివిధ రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు

షెడ్యూల్ విడుదల

2



తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అసాధ్యం : కూనంనేని

- మతపరమైన విభజనపై బీజేపీ నిలబడి ఉందన్న కూనంనేని
- తెలంగాణలో జైత్రయాత్ర చేయబోతున్నామని ఆ పార్టీ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా
- ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని సీపీఐ శ్రేణులకు పిలుపు

2

కొత్త నాయకత్వం కోసం కాంగ్రెస్ 'టాలెంట్ హంట్'..

- యువతకు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు!

- సమర్థులైన, చదువుకున్న యువతను ఆకర్షించేందుకు కాంగ్రెస్ కొత్త కార్యక్రమం
- రాజకీయ నేపథ్యం లేని యువతకు సువర్ణావకాశమన్న మహేశ్ గౌడ్
- టాలెంట్ ఉన్న వారిని ఎంపిక చేస్తామన్న పీసీసీ చీఫ్

విజేత,హైదరాబాద్ : రాజకీయాల్లోకి సమర్థులైన, చదువుకున్న యువతను ఆకర్షించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఒక సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం గాంధీ భవన్‌లో పార్టీ తరఫున వినూత్నమైన 'టాలెంట్ హంట్' ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రకటించారు. ప్రజా జీవితంలోకి రావాలనుకునే ప్రతిభావంతులైన యువతీ యువకులకు కాంగ్రెస్ పార్టీ ఒక సువర్ణావకాశాన్ని కల్పిస్తోందని, దేశ నిర్మాణంలో యువత ప్రధాన పాత్ర పోషించాలనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనల నుంచే ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

మిగతా 2 లో..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా పోలీసులకు పతకాలు

- విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ చీఫ్‌కు సర్వోన్నత పోలీసు పతకం
- భద్రాద్రి కొత్తగూడెం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రవి, చెర్ల సీఐ రాజులకు శౌర్య పతకాలు
- 16 మందికి మహోన్నత సేవా పతకాలు

☞ 2

ఆన్‌లైన్ 'నీట్'కు సుప్రీం నో..

ముందుగా నిర్ణయించినట్లే ఓఎంఆర్ విధానంలో రీ-టెస్ట్!

మొదటిపేజీ తరువాయి..
విజేత, న్యూ ఢిల్లీ, జూన్ 01 : బీఆర్ఎస్ మానీట్ (యూజీ) 2026 రీ-టెస్టును కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. దీంతో, ముందుగా నిర్ణయించిన ప్రకారం జూన్ 21న ఓఎంఆర్ విధానంలోనే ఈ పరీక్ష జరగనుంది. ఈ మేరకు ఆర్జేడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ దశలో పరీక్షా విధానాన్ని మార్చడం వల్ల తీవ్రమైన నిర్వహణాపరమైన సవాళ్లు ఎదురవుతాయని కోర్టు అభిప్రాయపడింది. సమయాభావం, ఎన్టీఏపై ఉన్న ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. "ఇలాంటి అభ్యర్థనలను గతంలోనే తిరస్కరించాం. ఈ అంశాన్ని వెకేషన్ తర్వాత జులైలో విచారిస్తాం" అని జస్టిస్ నరసింహ స్పష్టం చేశారు. మే 3న జరిగిన నీట్ (యూజీ) 2026 పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో దాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. వాట్సాప్‌లో సర్క్యులేట్ అయిన 'గెస్ పేపర్'లోని సుమారు 120 ప్రశ్నలు అసలు ప్రశ్నపత్రంతో సరిపోలడంతో ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరుగుతోంది. 22 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 21న జరిగే రీ-టెస్ట్ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) బహుళస్థాయి అథెంటికేషన్, పటిష్ఠ నిఘా వంటి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. మరోవైపు, నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు 2027 నుంచి నీట్ (యూజీ)ని సీబీటీ విధానంలో నిర్వహించేందుకు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఎన్టీఏ కోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో పరీక్ష విధానంపై విద్యార్థులకు స్పష్టత లభించింది.

హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం

- క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!

మొదటిపేజీ తరువాయి..
ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. "తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు.

ఏపీ సహా వివిధ రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు

- షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..
దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 27 రాజ్యసభ స్థానాలు, మూడు రాష్ట్రాల్లోని శాసనమండలి స్థానాల భర్తీకి ఎన్నికల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈ మేరకు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో సోమవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్లు దాఖలు చేయడానికి జూన్ 8 చివరి తేదీ. జూన్ 9న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి జూన్ 11 వరకు గడువు ఉంటుంది. జూన్ 18న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటక, మిజోరాం రాష్ట్రాల్లో మొత్తం 24 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. వీటితో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో ఒక్కో రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. ఇక శాసనమండలి ఎన్నికల విషయానికొస్తే, బీహార్‌లో 9, కర్ణాటకలో 7 స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. అలాగే బీహార్‌లో నితీశ్ కుమార్ రాజీనామాతో ఖాళీ అయిన ఒక ఎమ్మెల్సీ స్థానానికి కూడా ఉప ఎన్నిక జరగనుంది.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అసాధ్యం - కూనంనేని

మొదటిపేజీ తరువాయి.. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బీజేపీపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ మతపరమైన విభజన, మతం అనే సౌధంపై నిలబడి ఉందని తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ దండయాత్ర, జైత్రయాత్ర చేయబోతోందం టూ ఆ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, అయితే ఇక్కడ వారు కొన్ని సీట్లు గెలవొచ్చేమో కానీ అధికారంలోకి రావడం మాత్రం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, అందువల్ల సీపీఐ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల వ్యూహాన్ని ప్రకటిస్తూ, పొత్తులు ఉంటే కనీసం 5 స్థానాల్లో, లేనిపక్షంలో కనీసం 15 నియోజకవర్గాల్లో పోటీ చేసేలా పార్టీ సన్నద్ధం కావాలని కూనంనేని పేర్కొన్నారు. ఇందు లో భాగంగా రాష్ట్రంలో బలమైన 40 నియోజకవర్గాలను గుర్తించామని, అక్కడ ఆగస్టు 6 నుంచి 15 వరకు ప్రత్యేక పాదయాత్రలు చేపడతామని వెల్లడించారు. ఈ యాత్రల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలతో పాటు స్థానిక సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్తామన్నారు. అలాగే ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా జూన్ 4న, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై జూన్ 15న ప్రత్యేక కార్యక్రమాలు ఉంటా యని, సెప్టెంబర్ 28న 'ఛలో ఢిల్లీ' కార్య క్రమాన్ని నిర్వహిస్తామని ఆయన ప్రక టించారు.

పారదర్శకతే లక్ష్యం

టీజీపీఎస్సీలో కీలక సంస్కరణలు

విజేత, హైదరాబాద్, జూన్ 01 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించే అన్ని నియామక పరీక్షలను ఇకపై కంప్యూటర్ ఆధారిత విధానంలోనే (సీబీటీ) నిర్వహిస్తామని చైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా నియామక ప్రక్రియలో మరింత భద్రత, పారదర్శకత సాధ్యమవుతుందని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో నియామక పరీక్షల నిర్వహణకు కంప్యూటర్ ఆధారిత విధానమే అత్యుత్తమ మార్గం. సంప్రదాయ ఓఎంఆర్ విధానంతో పోలిస్తే ఇది ఎంతో సురక్షితమైనది. పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రాన్ని సిద్ధం చేసే వెసులుబాటు ఉంటుంది" అని వివరించారు. కమిషన్‌లో అనేక సంస్కరణలు ప్రవేశపెడుతున్నామని, అభ్యర్థుల్లో విశ్వాసం నింపేందుకు సాంకేతికతను వాడుకుంటున్నామని తెలిపారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలివ్వడం సాధ్యం కాదని, అందుకే పోటీ పరీక్షల్లో కొందరికి నిరాశ తప్పదని ఆయన అన్నారు. కమిషన్‌పై వచ్చే నిరాధార విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పారదర్శకతను పెంచే ఉద్దేశంతో ఇకపై ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు.

నీటి వాటా దక్కించుకోండి..

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

మొదటిపేజీ తరువాయి.. పండే పంటలపై ఏఐ టెక్నాలజీ ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని, రామగుండం యూరియా మొత్తం రాష్ట్రానికే దక్కేలా కేంద్రానికి లేఖ రాయాలని సూచించారు. విపత్తుల సమయంలో ఆస్తి, ప్రాణ నష్టం జరిగితే వెంటనే స్పందించి పరిహారం అందించాలని, వరద నిధులు రూ.1000 కోట్లతో రోడ్లు, వంతెనల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి ఎద్దడి లేకుండా, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా జిల్లా స్థాయి నుంచి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం

మొదటిపేజీ తరువాయి..
విజేత, న్యూ ఢిల్లీ , జూన్ 01 : సర్వోన్నత న్యాయస్థానానికి ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలంటూ కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం సోమవారం ఆమోదముద్ర వేసింది. ఈ నియామకాలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(2) ప్రకారం ఈ నియామకాలు జరిగాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మే 22, 27 తేదీల్లో జరిగిన సమావేశాల్లో సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఐదుగురి పేర్లను పదోన్నతి కోసం కేంద్రానికి సిఫార్సు చేసింది. కొత్తగా నియమితులైన వారిలో పంజాబ్, హరియాణా హైకోర్టు చీఫ్ జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా, జమ్మూకశ్మీర్, లడఖ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. వీరితో పాటు సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ వి. మోహనను కూడా నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచిన విషయం తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కాకుండా న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచుతూ రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో తాజా నియామకాలకు ప్రాధాన్యత ఏర్పడింది. కొత్తగా నియమితులైన న్యాయమూర్తులు వివిధ హైకోర్టులలో విశేష అనుభవం ఉంది. జస్టిస్ నాగు 2011 నుంచి జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ సచ్‌దేవా, జస్టిస్ పల్లి 2013 నుంచి న్యాయమూర్తులుగా సేవలందిస్తున్నారు. సీనియర్ అడ్వకేట్ మోహన సుప్రీంకోర్టులో రాజ్యాంగ, సివిల్, సర్వీస్ సంబంధిత కేసుల వాదనలో నిపుణురాలిగా పేరుగాంచారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయి.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీసులకు పతకాలు

మొదటిపేజీ తరువాయి.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, ఉత్తమ సేవలు అందించిన 632 మంది పోలీసులు, అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పతకాలను ప్రకటించింది. ఈ మేరకు ఈరోజు వారి పేర్లను ప్రకటించింది. విశిష్ఠ, అత్యుత్తమ మరియు ఉత్తమ సేవలకు గుర్తింపుగా, పోలీస్, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోధక బ్యూరో, ప్రత్యేక రక్షణ దళం, అగ్నిమాపక సేవల విభాగాలకు చెందిన సిబ్బందిని వివిధ పతకాలకు ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ చీఫ్ ప్రతాప్‌కు సీఎం సర్వోన్నత పోలీసు పతకం దక్కింది. భద్రాద్రి కొత్తగూడెం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రవి, చెర్ల సీఐ రాజులకు తెలంగాణ పోలీస్ శౌర్య పతకాలను ప్రకటించారు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ సంపత్, గ్రేహౌండ్స్‌లోని మరో ఏడుగురిని శౌర్య పతకాలు వరించాయి. 16 మందికి మహోన్నత సేవా పతకాలు, 94 మందికి ఉత్తమ సేవా పతకాలు, 50 మంది కఠిన సేవా పతకాలు, మరో 461 మంది సేవా పతకాలు అందుకోనున్నారు.

కొత్త నాయకత్వం కోసం కాంగ్రెస్ 'టాలెంట్ హంట్'..

- యువతకు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు!

మొదటిపేజీ తరువాయి.. ఇది సాధారణ పార్టీ చేరికల లాంటి కార్యక్రమం కాదని, సమాజానికి సేవ చేయాలనే తపన ఉన్న ప్రతి ఒక్కరినీ వారి రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా ఆహ్వానిస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ టాలెంట్ హంట్ ద్వారా పార్టీ అధికారిక ప్రతినిధులను పూర్తిగా పారదర్శకమైన పద్ధతిలో ఎంపిక చేయనున్నారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ వ్యవహారాలపై బలమైన అవగాహన ఉండటం, లౌకికవాదం పట్ల పూర్తి నిబద్ధత కలిగి ఉండటం, సామాజిక సేవపై నిజమైన ఆసక్తితో పాటు ప్రజలతో సమర్థవంతంగా మాట్లాడగలిగే నైపుణ్యం ఉన్నవారిని ఈ ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తారు. సాంప్రదాయ రాజకీయ సంబంధాలు లేకపోయినా కేవలం ప్రతిభ, స్పష్టమైన విజన్, సేవా దృక్పథం ఉన్న మంచి వ్యక్తుల కోసం కాంగ్రెస్ పార్టీ ఈ వేదికను అందిస్తోందని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. వారసత్వ రాజకీయాలకు భిన్నంగా, క్షేత్రస్థాయి నుంచి సరికొత్త రక్తాన్ని పార్టీలోకి ఆహ్వానించడానికి కాంగ్రెస్ వేసిన ఈ అడుగు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశావహ యువతలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం

- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

విజేత, వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర శాసనస భాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని మదన పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బిళ్ళ పాటి విజయ లక్ష్మీతో కలిసి పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. మైలర్ దేవరం పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. గొట్టిముక్కల గ్రామంలో గ్రామ సర్పంచ్ సుద్దగళ్ల సంగీతా లింగమయ్యతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం, రైతులకు స్ప్రింక్లర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పంపిణీ చేశారు.పులుసు మామిడి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించారు.కోటాలగూడ గ్రామంలో డ్వాక్రా మహిళ భవనం, సర్పంచ్ పల్లినూతనంగా కట్టిన ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,వికారాబాద్ నియోజకవ ర్గమును అభివృద్ధి చేసే బాధ్యత తనదని అన్నారు.ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో నియోజకవర్గముకు అధిక నిధులు తీసుకు వస్తున్నామని చెప్పారు.గ్రామాలలో పల్లె దవాఖాల వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు.అనం తరం గొట్టిముక్కల గ్రామంలోని పలు సమస్యలు గ్రామ సర్పంచ్ సుధగళ్ళ సంగీత లింగమయ్య స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు.దానికి స్పీకర్ సానుకూలంగా స్పందిస్తూ అన్ని సమస్యలు పరిష్కరిస్తామని,గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిళ్లపాటి రాజశేఖర్ రెడ్డి, ఆర్ టి ఏ మెంబర్ జాఫర్,వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్,వైస్ చైర్మన్ మల్లేశం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డం ప్రసాద్ కుమార్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

: యూత్ కాంగ్రెస్ నేత ముస్తఫా టిప్పు డిమాండ్

విజేత, వికారాబాద్ ప్రతినిధి : ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి (స్పీకర్)గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వికా రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌కు రాష్ట్ర క్యాబినెట్‌లో కీలకమైన మంత్రి పదవిని కేటాయించా లని వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ముస్తఫా (టిప్పు) అన్నారు. సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకులు ముస్తఫా మీడియాతో మాట్లాడుతూ,గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ జిల్లాలోనే కాకుండా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎదుగుద లకు ఎనలేని సేవలు అందించారని కొని యాడారు. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవంతో పాటు, అందరినీ కలుపు కొనిపోయే గుణమున్న నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు.

జిల్లా అభివృద్ధికి దోహదం :
గడ్డం ప్రసాద్ కుమార్ కి మంత్రి పదవి దక్కితే వికారాబాద్ జిల్లా మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది. స్థానిక ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కార మవడమే కాకుండా, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంటుందనీ అన్నారు.ప్ర స్తుతం ఆయన స్పీకర్ హోదాలో నిష్పక్ష పాతంగా సభను నడిపిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నప్పటికీ, ఆయనకున్న రాజకీయ అనుభవాన్ని, ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావాన్ని పరి గణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు మంత్రివ ర్గంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని ముస్తఫా టిప్పు ఈ సందర్భంగా విజ్ఞప్తి

చేశారు. వికారాబాద్ జిల్లా ప్రజల, పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు ఈ నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

పొగాకు నియంత్రణకు కోట్పా అమలు

- "మాచన" ప్రార్థన కు పి ఎమ్ వో స్పందన

విజేత, హైద్రాబాద్: పొగాకు నియంత్రణ కోసం దేశ వ్యాప్తంగా కోట్పా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎమ్ వో)స్పష్టం చేసిందని టుబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత, పౌర సరఫరా శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ తెలిపారు.సోమవారం నాడు ఆయన హైదరాబాద్ లో మాట్లాడుతూ పొగాకు నియంత్రణ కోసం రాష్ట్రాలు సైతం చిత్త శుద్ధి తో చర్యలను తీసుకోవాల్సిన భాధ్యత రాష్ట్రాలకు ఉందని ప్రాధాని కార్యాలయం తెలిపినట్టు రఘునందన్ వివరించారు. మే 31 ప్రపంచ పొగాకు

వ్యతిరేక దినోత్సవం సందర్భంగాకోట్పా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అపుడే స్కూళ్లు, కాలేజీల వద్ద పొగాకు నియంత్రణ సాధ్యం అవుతుందని,ఈ దిశగా ప్రధాన మంత్రి కార్యాలయం స్పందన కోసం యావత్ భారతదేశం ఆత్రుతగా వేచి చూస్తోందని రఘునందన్ అన్నారు. కాగా వరల్డ్ నో టుబాకో డే సందర్భంగా ప్రధాని కార్యాలయంకు పంపిన ప్రార్థన కు పిఎమ్ వో స్పందిస్తూ దేశ వ్యాప్తంగా పొగాకు నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను రఘునందన్ కు వివరించింది.

పిఎమ్ వో స్పందన తో గొప్ప మార్పు :
ఎవరో ఏదో చేస్తారని నిరీక్షించే బదులు "ఇది పరిస్థితి" దీన్ని మీరే మార్చగలరు అని రఘునందన్ చేసిన ప్రార్థన కు పి ఎమ్ వో స్పందిస్తూ.. ఏయే చర్యలు చేపట్టింది సావిరంగా తెలియజేయడం పట్ల టుబాకో కంట్రోల్ హీరో మాచన రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు.

విజేత
రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవి ఇవ్వాలి

- అనుభవం ఉన్న నాయకుడు గడ్డం ప్రసాద్ కుమార్
- కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిగుర్లపల్లి బందయ్య

విజేత,వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనస భాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవిలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిగు ర్లపల్లి బందయ్య అన్నారు. సోమవా రం కాంగ్రెస్ పార్టీ నాయకు డు చిగు ర్లపల్లి బందయ్య మీడియాతో మాట్లాడుతూ, గడ్డం ప్రసాద్ కుమార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మంత్రి పదవిలో కొన సాగిన నాయకుడని కొనియాడారు. రాబోయే మంత్రివర్గ విస్తరణలో గడ్డం ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవిలో చోటు కల్పించాలని తెలిపారు. గడ్డం ప్రసాద్ కుమార్ సీనియర్ నాయకుడని, ఆయనకు సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత పార్టీ అధిష్టానం పై ఉందని అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవి రావాలనే కోరిక వికారాబాద్ నియోజకవర్గ నాయకులకు ఉందని అన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇస్తే వికారాబాద్ నియోజకవర్గంతో పాటు, వికారాబాద్ జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ధన్నారంలో ఎంపీ నిధులతో బోర్ వెల్ ఏర్పాటు

- ప్రజల దాహం తీర్చిన నాయకులు

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రి పదవి చేసిన నాయకుడు
- కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి రాజు

విజేత,వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ మున్సి పాలిటీ పరిధిలోని 2వ వార్డు ధన్నారం లో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయి చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ ఎరుకలి సుధాకర్ సమక్షంలో దన్నారం గ్రామ పంచాయతీ ఆఫీస్ ఎల్లమ్మ తల్లి గుడి ముందు బోర్ వేశారు. బోర్ వేయడంతో ధర్మారం గ్రామ ప్రజల నీటి కష్టాలను తీర్చారు. ఈ సందర్భంగా సాయిచరణ్ రెడ్డి మాట్లాడుతూ, ధన్నారం గ్రామ ప్రజలు నీటి కష్టాలను ఎదుర్కొం టున్నారని ఎంపీ తో చెప్పడంతో వెంటనే బోర్ వేయడానికి నిధులను మంజూరు చేశారని తెలిపారు. భవిష్యత్తులో గ్రామానికి ఎలాంటి అవసరమున్న ఎంపీ తో మాట్లాడి నిధులను సమకూర్చి గ్రామ ప్రజల కష్టాలను తీరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, శివరాజ్, కౌన్సిలర్ రుచిత సాయి చరణ్ రెడ్డి, యాస్కి శిరీష, కౌన్సిలర్ లావణ్య సురేందర్, స్రవంతి శ్యామ్ రెడ్డి, వికారాబాద్ టౌన్ జనరల్ సెక్రటరీలు అమర్నాథ్, వెంకట్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించి డాక్టర్ రామచంద్రయ్య

విజేత,వికారాబాద్ ప్రతినిధి : వికా రాబాద్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రామ చంద్రయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇదే ఆసు పత్రిలో సూపరింటెండెంట్‌గా ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఉన్న డా. రామచంద్ర య్యకు ప్రభుత్వం తిరిగి బాధ్యతలు అప్పగించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ఆసు పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని, ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుం టానని తెలిపారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, పేద రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నూతన సూపరింటెండెంట్‌కు స్వాగతం పలికారు.

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్ లు అందచేత

విజేత, గణపురం : గణపురం మండల కేంద్రంలోని క్రికెట్ క్రీడాకారులకు మూర్తి అండ్ సన్స్ జ్యువెలర్స్ నిర్వాహకులు కొండపర్తినారాయణమూర్తి ,ప్రమోద్ లు20 మంది క్రికెట్ క్రీడాకారులకు 10 వేల విలువగల టీ షర్ట్ లను సోమవారం అందజేశారు. గ్రామాలలోని యువత విద్యతోపాటు క్రీడా రంగాలలో రాణించాలని, క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనడంతో ఆరోగ్యం , ఉత్సాహంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తాళ్లపల్లి సాయి వర్ధన్, మహమ్మద్ వాజిద్, గణేష్ ,పాషా, వెంకటేష్, కృష్ణా, నగేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులకు టీ షర్ట్లు అందజేసిన మూర్తి అండ్ సన్స్ నిర్వాహకులకు యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం

విజేత,కన్నాయిగూడెం : మండలంలోని బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ కోత్తురు గ్రామానికి చెందిన తాటి రజిత–రాజు,ముక్కెర సమ్మక్క –రాజు నూతన ఇందిరమ్మ ఇళ్లకు మండల కాంగ్రేస్ ఇంచార్జి స్థానిక సర్పంచ్ జాడి రాంబాబు మరియు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు గార్లు రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంబించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గత పది సంవత్సరాలనుండి ఎన్నడూ లేని విధంగా ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకోని మాలాంటి ప్రతి పేదవాడి సొంత ఇంటి కళ నెరవేర్చడమే కాకుండా ఇంకా ఎన్నో ఉచిత పథకాలు అందజేస్తున్నారు కావునా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్యలు సీతక్కకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. అలాగే సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం రానున్న రోజుల్లో మండలంలోని అన్ని వర్గాల పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను మంత్రి సీతక్క గారి సహకారంతో మంజూరు చేస్తారని గృహ ప్రవేశం చేసిన వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు సునార్కని ఆనంద రావు, యూత్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్, యూత్ గ్రామ అధ్యక్షులు వసంతరావు, యూత్ నాయకులు తాటి లచ్చలు, భీమని నరేష్,జాడి నరేష్, కోటేష్, చంటి, రమేష్, సీనియర్ నాయకులు నర్సింహా,నాగభూషణం, గోపయ్య, గ్రామ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

నూతన డిఈఒకు స్వాగతం తెలిపిన ఉపాధ్యాయ సంఘ నాయకులు

విజేత, ఇబ్రహీంపట్నం : వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు త్వరలో ప్రారంభమవుతున్న తరుణంలో కనీస సౌకర్యాలు కల్పించడం కొరకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్ టీ యు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్టపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా నూతన డిఈఒగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు ని ఎస్టియు రంగారెడ్డి జిల్లా పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన డీఈవో కి సంఘ పక్షాన పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని వారు కోరారు. ప్రధానోపాధ్యాయుల సేవా పుస్తకాలు డిజిటలైజ్ అవుతున్నందున అన్ని ఎంట్రీలు పూర్తి చేయాలని వారు కోరారు. ఉపాధ్యాయుల సేవపుస్తకాలలో నమోదులు పూర్తి చేయడానికి ఎం ఈ ఒలు, ప్రధానోపాధ్యాయులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని డి ఈ ఒ ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి, రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రావు, మండల నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్, భాస్కర్, మహేష్ పాండు, లింగం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి - సీపీఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య

విజేత నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 నుంచి 2014 వరకు జరిగిన వివిధ ఉద్యమాలు, ఆందోళనల్లో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య డిమాండ్ చేశారు.నల్లబెల్లి మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వేలాది మంది యువతతో పాటు సకల జనులు పోరాటం చేశారని, అనేక మంది కేసులు ఎదుర్కొని జైలు పాలవడంతో పాటు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ఉద్యమకారుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం, గౌరవ వేతనం అందించడం వంటి హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు.ఆ హామీలను నమ్మి అనేక మంది ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించి స్పష్టమైన విధానం ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ప్రభుత్వం ఉద్యమకారుల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తుందని ఆశిస్తున్నామని, కానీ జూన్ 1 వరకు కూడా సంబంధిత హామీల అమలుపై అధికారులకు ఎలాంటి ఆదేశాలు జారీ అయినట్లు కనిపించడం లేదని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను గుర్తించి, ఇచ్చిన హామీల అమలుపై వేగవంతమైన మరియు సముచితమైన నిర్ణయం తీసుకోవాలని బట్టు సాంబయ్య విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సీపీఐ మండల పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పరికి కోర్నేల్, మామిండ్ల పెద్ద ఐలయ్య, ఓదెల రవి తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్ ఐకేపీ కేంద్రంలో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- ప్రజాపాలనలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన సీపీఐ నాయకులు, రైతులు

విజేత, నల్లబెల్లి : రాంపూర్ ఐకేపీ కేంద్రంలో మిగిలి ఉన్న సుమారు 2,500 వరి ధాన్య బస్తాలను ప్రభుత్వం గుర్తించిన రైస్ మిల్లులకు తక్షణమే తరలించాలని కోరుతూ నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో సీపీఐ నాయకులు, రైతులు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అక్కపెల్లి రమేష్, గుంపెల్లి మునీశ్వర్, బీసీ హక్కుల సాధన సమితి నాయకుడు ఇల్లందుల సాంబయ్య మాట్లాడుతూ ఐకేపీ కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించకపోతే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం ఈదురుగాలులు, వడగళ్ల వానలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం తడిసిపోయి నాణ్యత కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై స్పందించిన ఆర్డీవో, ధాన్యాన్ని త్వరితగతిన తరలించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు ఆవాల సంపత్‌రావు, మాధవరావు, మణమ్మ తదితరులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన ప్రణవ్ యువసేన

- మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ

విజేత, కమలాపూర్ : వంగపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పోడేటి లచ్చమ్మ కుటుంబానికి హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కమలాపూర్ ప్రణవ్ యువ సేన ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్నివారికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిసిసి జనరల్ సెక్రెటరీ మాట్ల రమేష్ మాట్లాడుతూ నిరుపేదలు కష్టకాలంలో ఉంటే వారికి కష్టకాలంలో అండగా నిలుస్తూ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అనేకమంది నిరుపేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న గొప్ప యువ నాయకుడు మన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితెలా ప్రణవ్ బాబు అని కొనియాడారు ఈ సందర్భంగా వారి తాత సింగపురం రాజేశ్వరరావు కూడా ఇదే మాదిరిగా నిరుపేదలకు సహాయం చేస్తూ పేద ప్రజల మన్ననలు పొందారని అదే బాటలో వారి మనవడు ప్రణవ్ బాబు కూడా పయనిస్తున్నాడని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ మట్ల రమేష్, కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరశురాములు, అకునూరి సాంబయ్య, పుల్ల శోభన్, గుంపుల అశోక్, వార్డు సభ్యులు గందసిరి అనిల్, మౌటం నాగరాజు, యూత్ జిల్లా జనరల్ సెక్రటరీ కె. మనీష్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెరాల రోహిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ యువసేన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఇటువంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

అంబటిపల్లి అంగన్వాడి సెంటర్ లో మహిళా వారోత్సవాలు

- బాల్య వివాహాలతో బతుకు ఆగం
- గ్రామ బాలల పరిరక్షణ మహిళల భద్రత రక్షణ చర్యలు

విజేత, మహాదేవపూర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు అంగన్వాడి టీచర్ పద్మ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మహిళ వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాల్య వివాహాలపై అవగాహన బాల్య వివాహాలు అరికట్టడం. మహిళల రక్షణ భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు కిషోర్ బాలికలు మరియు పిల్లలు వారి యొక్క పోషక స్థితిని మెరుగుపరచడం . పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా రక్త హీనతను నివారించడం. గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్ష నిర్వహించి రక్త హీనత గురి కాకుండా ఆకుకూరలు పండ్లు పాలు గుడ్లు తీసుకోవడం ద్వారా ఆరోగ్యమైన బిడ్డకు జన్మనిస్తారని. తెలిపారు. సంపూర్ణ పోషకాహారాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. అంగన్వాడి సెంటర్ లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు ఆటపాటలతో విద్యను అభ్యసించడం ద్వారా మేధావికాసం పెంపొందుతుందని. రెండున్నర సంవత్సరాల పిల్లలనుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడిలో చేర్చుకోవడం జరుగుతుందని. తెలిపారు. అంగన్వాడీలోని పిల్లలకు ప్రభుత్వం ఇచ్చిన దుస్తులను గ్రామ ఉపసర్పంచ్ పొలం సంజీవ్ మరియు వార్డు సభ్యులు పట్టి రాజబాబు గ్రామస్తులు గుజ్జులా సాయి. అందించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ సుజాత కిషోర్ బాలికలు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

విజేత
కరీంనగర్
కరీంనగర్ , పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

కాళ్లు లేకపోయినా నేరాలు మానని మోస్ట్ వాంటెడ్ ఖాలీద్ అరెస్ట్

విజేత, కరీంనగర్ : కరీంనగర్ లో పదేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ధూమ్ ఖాలీద్ చివరకు పోలీసులకు చిక్కాడు చనిపోయాడనే ప్రచారం చాలా ఏళ్లుగా ఉన్న దాన్ని నమ్మని పోలీసులు కాళ్లు లేని స్థితిలోనూ నేరాలు చేస్తూనే ఉన్నాడనే సమాచారంతో సీఐ నిరంజన్ రెడ్డి బృందం అతడిని అరెస్టు చేసింది పదేళ్ల తర్వాత పట్టుబడిన ధూమ్ ఖాలీద్ అరెస్టుతో పోలీస్ శాఖ లో హర్షం వ్యక్తమైంది

కొలిమికుంటలో ధర్తి మాత బచావో అభియాన్ సమావేశం

- పంట అవశేషాలు కాల్చవద్దు
- మండల వ్యవసాయ అధికారి మమత

విజేత, చొప్పదండి : చొప్పదండి మండలంలోని కొలిమికుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిగ్రాని సమితి ఆధ్వర్యంలో "ధర్తి మాత బచావో అభియాన్" సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మమత పాల్గొని రైతులకు పలు కీలక సూచనలు చేశారు.రైతులు వరి కొయ్య కాలు, మొక్కజొన్న, ఇతర పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలనిఆమెసూచించారు. ఒకవేళ కాల్చితే పర్యావరణ కాలుష్యం,నేల కాలుష్యంతో పాటు నేల సారం క్షీణించి పంట ఎదుగుదల,దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని హెచ్చరించారు.నేల లోని మిత్ర జీవులు,వానపాములు చనిపోవడం వల్ల నేల గుల్లబారటం తగ్గుతుందని వివరించారు.పంట అవశేషాలు కాల్చిన వారికి జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు.వానాకాలం సాగుకు సమాయత్తం కావాలని, విత్తన ఎంపిక, విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు.లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి తప్పకుండా రసీదు పొందాలని రైతులకు తెలిపారు.వరి సన్నరకాల సాగుపై అవగాహన కల్పించారు.పంటవైవిధ్యీకరణలో భాగంగా రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని ప్రోత్సహించారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ చొక్కల తిరుపతి,గ్రామ సెక్రటరీ, వార్డు సభ్యులు,నిగ్రాని సమితి మెంబర్లు, ఏఇవో రమ్య జోష్న, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి
- మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పిలుపు

విజేత, చొప్పదండి : బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చొప్పదండి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పార్టీశ్రేణుల కుపిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని,పార్టీనాయకులు,కార్యకర్తలు,శ్రేణులంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.ప్రజలతో కలిసి అవతరణవేడుకలుఉత్సాహంగా జరపాలని సూచించారు.14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కెసిఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గడపకు తెలిసేలా ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.తెలంగాణ కోసం అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ, సాధించుకున్న రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు.

రాష్ట్రంలోనే అత్యధిక మక్కల కొనుగోలు - చొప్పదండి కేంద్రానికే పెద్దపీట

- 50 వేల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలుతో సరికొత్త రికార్డు
- రైతుల సంక్షేమం కోసమే నా కృషి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం
- రైతు బాంధవుడు మా ఎమ్మెల్యే మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్

విజేత, చొప్పదండి : కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం రైతన్నల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రైతుల కష్టం తీర్చడమే ధ్యేయంగా ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని, ఆయన చొరవతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రాష్ట్రంలోనే అత్యధిక మక్కల కొనుగోలు కేంద్రంగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ కొనియాడారు.రాష్ట్రం మొత్తం మీద మూడు కేంద్రాలకు మాత్రమే అనుమతి ఉంటే, చొప్పదండి కేంద్రానికి ప్రత్యేకంగా అనుమతి ఇప్పించి తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం నిబద్ధతకు రైతులు సాక్ష్యం. నియోజకవర్గంలోని ప్రతి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా రాత్రింబవళ్లు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ,రైతులకు ఒక్క పైసా కూడా నష్టం రాకూడదని ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారని చైర్మన్ తెలిపారు.రైతుల అభ్యర్థన మేరకు మక్కల కొనుగోలు కేంద్రాన్ని వారం రోజులలో ఏర్పాటు చేస్తాను అని ఇచ్చిన హామీని,కేవలం 24 గంటల్లోనే అమలు చేసి చూపారు.పంట అమ్ముకోవడానికి రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో,రాత్రికి రాత్రే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి అనుమతులు సాధించడం ఆయనకు రైతులపై ఉన్న ప్రత్యేక ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లాలో ఏకైక మక్కల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించడం,రైతుల పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంకితభావాన్ని,చిత్తశుద్ధిని చాటిచెబుతోంది. ఇప్పటికే చొప్పదండి మార్కెట్‌లో 50,000 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సృష్టించారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల రైతన్నలకు మొక్కజొన్న అమ్ముకోవడానికి అధిక మద్దతు ధర కల్పించారు. మొక్కజొన్న రైతులకు క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధరతో చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల రైతులకు ఎంతో లాభం చేకూరింది. పెద్ద ఎత్తున మక్కలు కొనుగోలుతో లారీల కొరత ఉండడంతో ఎమ్మెల్యే స్వయంగా పై అధికారులతో మాట్లాడి, వర్షం వస్తేరైతులపంటతడిసిపోతుందనే ఆవేదనతో పంట నిల్వ ఉంచుకోవడానికి రెండు గోదాములను యుద్ధప్రాతిపదికన ఏర్పాటుచేసి నిజమైన రైతు బాంధవుడిగా నిలిచారు. రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు కొనుగోళ్లను పర్యవేక్షిస్తూ, రైతులతో మమేకమవుతూ, వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్న ఏకైక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని రైతులు కొనియాడుతున్నారు. దళారుల బెడద లేకుండా, తూకంలో మోసం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని రైతుకు పూర్తి న్యాయం చేకూరుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. రైతులకోసం ఎల్లప్పుడూ అండగా ఉంటాను. రైతుల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం. చొప్పదండి నియోజకవర్గ రైతుల కళ్లలో ఆనందం చూడటమే నా తపన. రైతు కుటుంబంలో పుట్టిన బిడ్డగా రైతు కష్టం నాకు తెలుసు" అని ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా పేర్కొన్నట్లు మార్కెట్ చైర్మన్ తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడిగా, రైతుల కష్టం తీర్చే దేవుడిగా ఎమ్మెల్యే సత్యం నిలిచారని నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జమ్మికుంట రైల్వే స్టేషన్ లో పోలీసుల డ్రగ్స్ తనిఖీలు

విజేత కరీంనగర్ : కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అల్లం ఆదేశాల మేరకు జమ్మికుంట రైల్వే స్టేషన్లో పోలీసులు ప్రత్యేకత నిర్వహించారు పట్టణ సిఐ రామ కృష్ణగౌడ్ ఎస్సై రవి డాగ్ స్క్వాడ్ బృందం సహాయంతో రైల్వే స్టేషన్ ప్రాంగణం ప్లాట్ఫారాలు ప్రయాణికుల సామాన్లను క్షుణ్ణంగా పరిశీలించారు గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు రైల్వే మార్గాల ద్వారా మాదకద్రవ్యాల రవాణా జరిగే అవకాశాల నేపథ్యంలో అనుమానస్పద వ్యక్తులు వస్తువులపై నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు

కొండగట్టు ప్రధాన అర్చకుడికి ఘన వేడుకలు

విజేత కరీంనగర్ : జగిత్యాల జిల్లాలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులుగా సుదీర్ఘకాలం పాటు సేవలందించిన వకులాభరణం రఘు పదవి విరమణ చేశారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు వేదోక్త మంత్రో చరణాల మధ్య ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రం ప్రసాదాలను సమర్పించారు దేవస్థానం ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం చేశారు

అంతర్జాతీయ ఆన్ లైన్ బెట్టింగ్ రాకెట్ బట్ట బయలు

విజేత కరీంనగర్ : తెలంగాణ సి ఐ డి అధికారులు డిఫాబెట్ యాప్ ద్వారా సాగుతున్న అంతర్జాతీయ ఆన్ లైన్ బెట్టింగ్ రాకెట్ చేదించారు కరీంనగర్ కు చెందిన ఒకబాధితుడు రూ, 10 లక్షలు కోల్పోవడంతో ఈ దర్యాప్తు ప్రారంభమైంది లక్డిపూల్ లో జరిగిన దాడుల్లో ఢిల్లీ గుజరాత్ పంజాబ్ లలో ఏకకాలంలో 11 మంది నిందితులను అరెస్టు చేశారు వారి వద్ద నుంచి లగ్జరీ కార్లు ల్యాబ్ టాప్ లు మొబైల్ ఫోన్లు నగదును స్వాధీనం చేసుకున్నారు

వడ దెబ్బతో యువరైతు మృతి

విజేత కరీంనగర్ ప్రతినిధి : హుజురాబాద్ మండలంలోని మాందాడి పల్లి లో తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ తగిలి 32 ఏళ్ల యువసాయ కూలి ఎనగందుల శ్రీకాంత్ మృతి చెందాడు ఆదివారం పొలంలో పనిచేస్తున్నప్పుడు ఎండ వేడిమికి గురైన శ్రీకాంత్ సాయంత్రానికి అస్వస్థకు గురయ్యాడు రాత్రి పరిస్థితి విషమించడంతో హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సోమవా రం ఉదయం చికిత్స పొందుతూ మరణించాడు అని మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఓట్ల తొలగింపు ప్రక్రియ పై కాంగ్రెస్, బిఆర్ఎస్ ఆందోళన

విజేత కరీంనగర్ ప్రతినిధి : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈనెల 25న ప్రారంభం కానున్న ఓట్ల సవరణ ప్రక్రియ ఎస్ ఐ ఆర్ రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది అధికార బిజెపి తమకు అనుకూలమైన ఓట్లను తొలగించే అవకాశం ఉందని కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీలు అనుమానిస్తున్నాయి ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పార్లమెంట్ ఇంచార్జ్ కోన శ్రీశైలం గౌడ్ బి ఆర్ఎస్ మాజీ మంత్రులు కొప్పూరు ఈశ్వర్ గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో ఓట్ల తొలగింపు పై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ ప్రక్రియపై ప్రతిపక్షాలు అప్రమత్తమయ్యాయి.

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

నూతన అంబేద్కర్ భవనం నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ భవనం మరియు వేంసూర్ రోడ్డులోని దోబీ ఘాట్ భవన నిర్మాణ పనులను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాల్సిన సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్‌పర్సన్ రిహానా బేగం, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ అధికారులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తుపల్లి జెవిఆర్ ఓసి లో వాహనాల ప్రమాదం

విజేత, సత్తుపల్లి: సత్తుపల్లి జలగం వెంగళరావు (జెవిఆర్) ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ పరిధిలో ఈరోజు ఒక చిన్న వాహన ప్రమాదం చోటుచేసుకుంది. మైనింగ్ ప్రాంతంలో వెళ్తున్న ఒక బొలెరో వాహనం మరియు 60 టన్నుల భారీ డంపర్ ఒకదానికొకటి స్వల్పంగా ఢీకొన్నాయి.ఈ ప్రమాద తీవ్రత కారణంగా బొలెరో వాహనం ముందు భాగం గణనీయంగా దెబ్బతిన్నది (డ్యామేజ్ అయింది). అయితే, బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న అధికారులు,సిబ్బంది అందరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రాణనష్టం గానీ ఎవరికీ చిన్నపాటి దెబ్బలు కూడా తగలకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది.సమాచారం అందుకున్న వెంటనే రక్షణ మరియు భద్రతా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేయండి

- నిరుద్యోగం, పేపర్ లీకేజీలపై క్షేత్రస్థాయి నుండి సోషల్ మీడియా వరకు నిరసనలకు భద్రాద్రి యూత్ కాంగ్రెస్ పిలుపు
- భద్రాద్రి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్

విజేత, ములకలపల్లి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలపై, ముఖ్యంగా పేపర్ లీకేజీలు, ధరల పెరుగుదలపై దేశవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని భారత యువజన కాంగ్రెస్ పిలుపునిచ్చింది.ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు.. భద్రాద్రి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, అశ్వారావుపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్ ఆధ్వర్యంలో ములకలపల్లిలో ఒక ముఖ్య సమావేశం జరిగింది. 'ఉపాధి కావాలి – సమాధానం చెప్పాలి' నినాదంతో భారీ ర్యాలీలు. ధరల పెరుగుదలపై నల్ల బెలూన్లు, ఖాళీ ప్లేట్లతో నిరసనలు. ద్రవ్యోల్బణం, రూపాయి పతనం వంటి కేంద్ర వైఫల్యాలపై సోషల్ మీడియాలో ఇన్ఫోగ్రాఫిక్స్, మీమ్స్, రీల్స్ ద్వారా ప్రచారం.ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగులతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లైవ్ కార్యక్రమాల నిర్వహణ."రాహుల్ గాంధీ నాయకత్వంలో నిరుద్యోగ సమస్య తీరేవరకు వీధుల నుండి సోషల్ మీడియా వరకు యూత్ కాంగ్రెస్ పోరాటం ఆపదు." అని నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశానికి సందేశం అందించిన ములకలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జహీరుద్దీన్, కారం సుధీర్ కుమార్‌లకు కమిటీ ధన్యవాదాలు తెలిపింది.సమావేశంలో ఐదు మండలాల అధ్యక్షులు కోడిమే వంశీ (ములకలపల్లి) కాక రమేష్ (దమ్మపేట) నాగ కిషోర్ (అశ్వారావుపేట) చెన్నమ్చెట్టి మహేష్ (చంద్రుగొండ)గుంటూరు సాయి(న్ స్ యు ఐ) మరియు నియోజకవర్గ కార్యకర్తలు.పాల్గొని విజయవంతం చేశారు

లక్షల జీతాలు..! తగ్గుతున్న విద్యా ప్రమాణాలు..?!

- ప్రభుత్వ పాఠశాలలపై పెరుగుతున్న ప్రశ్నలు
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందా?
- విద్యా సంవత్సరం ఆరంభం.. పాత సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా?

విజేత, సత్తుపల్లి : తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలకు జూన్ 11 తో వేసవి సెలవులు ముగియనున్న నేపథ్యంలో జూన్ 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. లక్షలాది మంది విద్యార్థులు కొత్త విద్యా సంవత్సరంలో అడుగుపెట్టనుండగా, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి, విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల పనితీరు, మౌలిక సదుపాయాలపై మరోసారి చర్చ మొదలైంది.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ, విద్యా ప్రమాణాల విషయంలో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కార్పొరేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రధాన విద్యా కేంద్రాలుగా ఉండేవి. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. అప్పులు చేసి అయినా తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులు భావిస్తున్నారు.దీనికి ప్రధాన కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో పడిపోతున్న విద్యా ప్రమాణాలు, బోధనలో లోపాలు, ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరి, పర్యవేక్షణ కొరతలను విద్యా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

వేలకు వేలు జీతాలు.. కానీ బోధనలో నిబద్ధత ఎక్కడ?

ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్షలాది రూపాయల వార్షిక వేతనాలు పొందుతున్నప్పటికీ కొంతమంది ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.పాఠశాలలకు ఆలస్యంగా రావడం, మధ్యలోనే వెళ్లిపోవడం, విద్యార్థుల అభ్యాస స్థాయిపై శ్రద్ధ చూపకపోవడం, పాఠ్యాంశాలను పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి అంశాలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి.ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వ పాఠశాలలే ప్రధాన ఆధారం. అలాంటి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకపోతే వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.ప్రాథమిక స్థాయిలోనే చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలు పొందాల్సిన విద్యార్థులు ఉన్నత తరగతులకు చేరినా ఆ సామర్థ్యాలను పూర్తిగా పొందలేకపోతున్నారని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి.

కేవలం భవనాలు నిర్మిస్తే సరిపోతుందా?

ప్రభుత్వం మన ఊరు–మన బడి వంటి పథకాల ద్వారా పాఠశాల భవనాలను ఆధునీకరిస్తోంది. కొత్త తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, డిజిటల్ బోధన సౌకర్యాలు కల్పిస్తోంది.అయితే విద్యా నిపుణుల అభిప్రాయం ప్రకారం కేవలం భౌతిక సదుపాయాలు కల్పించడం వల్లనే విద్యా నాణ్యత పెరగదు. ఉపాధ్యాయుల పనితీరు, బోధన పద్ధతులు, విద్యార్థుల అభ్యాస ఫలితాలు కూడా సమానంగా మెరుగుపడాల్సిన అవసరం ఉంది.

పర్యవేక్షణలో లోపమే ప్రధాన సమస్య?

ప్రభుత్వ పాఠశాలల్లో కొంతమంది ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి ప్రధాన కారణం పర్యవేక్షణ లోపమేనని విద్యా రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.మండల, జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు తరచూ పాఠశాలలను సందర్శించి బోధన తీరును పరిశీలించాల్సి ఉన్నప్పటికీ అనేక చోట్ల అది జరగడం లేదని ఆరోపణలు ఉన్నాయి.గైర్హాజరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం, పనితీరు ఆధారంగా సమీక్షలు నిర్వహించడం, విద్యార్థుల ఫలితాలపై బాధ్యత నిర్ధారించడం వంటి చర్యలు అవసరమని తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యార్థుల నమోదు పెంపు కంటే నాణ్యమైన విద్య ముఖ్యం

ప్రతి ఏడాది విద్యార్థుల నమోదు పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోంది. అయితే కేవలం అడ్మిషన్లు పెరగడం కాకుండా విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందుతున్నారా అనే అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు సూచిస్తున్నారు.విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్, సైన్స్, గణితం, డిజిటల్ పరిజ్ఞానం వంటి అంశాల్లో బలోపేతం చేయాల్సి ఉంది.

జూన్ 12 నుంచి కొత్త సంకల్పం అవసరం

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు కోసం ప్రభుత్వం, విద్యాశాఖ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను గుర్తించి నిబద్ధతతో పనిచేయాలి. ప్రభుత్వం కూడా కఠిన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేసి విద్యా నాణ్యత పెంపుపై దృష్టి సారించాలి.

ప్రజల ప్రశ్న

"ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా పోటీ పడే స్థాయికి ఎప్పుడు చేరుకుంటారు?" అనే ప్రశ్నకు ఈ విద్యా సంవత్సరం సమాధానం దొరుకుతుందా లేదా అనేది వేచి చూడాల్సిందే.

మేధా ట్రస్ట్ పరీక్షల్లో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించిన రుష్మిత, పాఠశాల టాపర్ మన్వితకు ఘన సన్మానం

విజేత, సత్తుపల్లి : వేంసూర్ మండలం మర్లపాడు గ్రామానికి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థినులు పర్సా రుష్మిత, బోలి మన్వితలను భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. భాజపా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ణి వీరంరాజు నివాసంలో వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ సన్మానం జరిగింది.మేధా ట్రస్ట్ నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన పర్సా రుష్మిత హైదరాబాద్‌లోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఉచిత బైపీసీ సీటును పొందింది. అలాగే పదో తరగతి పరీక్షల్లో మర్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 553 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన బోలి మన్వితను కూడా అభినందించారు.ఈ సందర్భంగా భాస్కర్ణి వీరంరాజు విద్యార్థినులకు నగదు బహుమతులు అందజేసి వారి ప్రతిభను కొనియాడారు. సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, దొడ్డపనేని కృష్ణయ్య శాలువాలు కప్పి సన్మానించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పర్సా రాంబాబు, నాయకులు దూపాటి వంశీ, బండి వెంకటరెడ్డి, పర్సా రాఘవులు, బోలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినుల విజయాలను అభినందిస్తూ వారి భవిష్యత్ విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజావాణి కి 122 దరఖాస్తులు

విజేత, మేడ్చల్ ప్రతినిధి, జూన్ 1 : సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 దరఖాస్తులను స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహమ్మద్, విజయెందర్ రెడ్డి లు కలిసి అర్జీదారులనుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహమ్మద్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వివిధ ప్రాంతాలనుండి ప్రజావాణి కార్యక్రమానికి తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో వస్తారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చొరవతీసుకోవాలని, ఒకవేళ దరఖాస్తు తిరస్కరనుకు గురైతే కారణం లిఖిత పూర్వకంగా అర్జిదారునికి తెలియచేయాలనీ ఫైజాన్ అహమ్మద్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ వో. మాలతి జిల్లాకు చెందిన వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

- ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోయిన పక్షంలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే మధ్యవర్తులను నమ్మకుండా తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిరంతరం మానిటరింగ్ చేస్తూ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఎమ్మెల్యే మైనంపల్లి ప్రత్యేక అభివృద్ధి నిధులతో పాపన్నపేట లో రెండు పంప్ సెట్ ల బిగింపు

- సర్పంచ్ పావణి నరేందర్ గౌడ్

విజేత, పాపన్నపేట : మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వార మండల కేంద్రమైన పాపన్నపేట కు త్రాగునీటి సౌకర్యార్థం బోర్ లకు రెండు పంపుసెట్లు ను మంజూరు చేశారని పాపన్నపేట సర్పంచ్ లింగంపేట పావణి నరేందర్ గౌడ్ తెలిపారు. సోమవారం పాపన్నపేటలోని బుడగ జంగాల కాలనీలో ఒకటి, రెండోది రాముల వారి గుడి పక్కన అంగన్వాడి కేంద్రం ముందు బిగించడం జరిగిందన్నారు. తన విజ్ఞప్తి మేరకు ప్రత్యేక నిధులు ద్వార రెండు పంప్ సెట్ లను మంజూరు చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కు సర్పంచ్ పావణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి సద్దాం హుస్సేన్, పంచాయతీ సభ్యులు, గ్రామ నాయకులు చోటు, దోసని సంగమేశ్వర్, సుంకరి శివయ్య, మూశెట్టి కిష్టయ్య, క్యాసగళ్ల ప్రవీణ్, వి శివ కుమార్, కర్రోళ్ళ సామిల్, గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు లైబ్రరీయన్ నరేందర్ రెడ్డి

- **అంకితభావంతో పనిచేసేవారికి ఎప్పుడు గుర్తింపు**
- **పదవీవిరమణ సభలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి**

విజేత, పాపన్నపేట : విధినిర్వహణలో అంకితభావంతోపనిచేసేవారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, క్రమశిక్షణకు మారుపేరు లైబ్రరీయన్ నరేందర్ రెడ్డి అని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చిలుముల సుహాసిని రెడ్డి కొనియాడారు. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యంలో మెదక్ టౌన్ లోని హెచ్ కన్వెన్షన్ హాల్ లో గ్రేడ్ 2 గ్రంథాలయ పాలకులు అడ్మినిస్ట్రేటర్ కుకునూర్ నరేందర్ రెడ్డి పదవీవిరమణ సభ జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ లైబ్రరీయన్ నరేందర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమన్నారు. వృత్తినే దైవంగా భావించి లైబ్రరీయన్ గా 38 సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తూ, వేలాది నిరుపేద నిరుద్యోగులకు విజ్ఞానాన్ని పంచి, గ్రంథాలయ సంస్థలో సేవలందిస్తూ, పాఠకులకు, ప్రజలకు ఉపయోగపడుతూ, అందరి మన్ననలు పొందిన నరేందర్ రెడ్డి సేవలు అమోఘమని కితాబిచ్చారు. బాధ్యతలును క్రమశిక్షణతో నిర్వహించారని, సుదీర్ఘ సర్వీస్ లో ఎలాంటి రిమార్కులు లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందడం వారి సేవలకు నిదర్శనమన్నారు.ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవీవిరమణ సహజమన్నారు. పదవీవిరమణ అనంతరం నరేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, మాజీ అధ్యక్షులు చంద్రాగౌడ్, మాజీ ఎంపిపి సావిత్రి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చాగంటి అయోధ్య, వ్యవసాయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీహరి, ఎక్బాల్ పాషా, టిపిటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, ఎంఈఓ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంఈఓ లు కె మహేందర్ రెడ్డి, రాంరెడ్డి, మాజీ పిఈటి సుదర్శన్, లైబ్రరీయన్ ప్రతాప్ రెడ్డి, మల్లప్ప, కాల్వమీది కిషన్, సింగారపు రాములు, హెల్త్ దున్న కిషన్, తూర్పు రాజారామ్, ఏదుల ఆడివప్ప, జిల్లాలోని గ్రంథాలయ లైబ్రరీయన్ లు, పాపన్నపేట మండల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మెదక్ జిల్లా టీయూ డబ్ల్యూ జే చీఫ్, సీనియర్ జర్నలిస్ట్ శంకర్ దయాల్ చారీ, వైద్య శ్రీనివాస్, టి గురుమూర్తి గౌడ్, పోతేదార్ మల్లన్న,ఆకుల శ్రీనివాస్,ఉమామహేశ్వర,వెంకటరమణ, రాజేశ్వర్, సిహెచ్ఓ చందర్, కల్లేటి సంగమేశ్వర్, కామారెడ్డి అసిస్టెంట్ సబ్ ఇన్స్ పెక్టర్ కె శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి మిత్ర బృందం, ఉద్యోగ ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను మార్కండేయ స్లం సమైఖ్యకు చెందిన ద్వాక్రా గ్రూప్ మహిళలు పెద్ద సంఖ్యలో పి ఎం. ఆర్ గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మన తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి చీరలను 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ప్రతి ఒక్కరికి పంపిణి చేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ మన రేవంత్ రెడ్డి గారు తయారు చేసిహించినటువంటి చీరలు చాలా బాగున్నాయని అందరూ కట్టుకునేలా తయారు చేయించినందుకు గాను తన12వ వార్డు ప్రజల తరపున వారికి ప్రతేక ధన్యవాదములు తెలియజేశారు. రానున్న రోజులలో ఇంకా మరింత కొత్త ఆలోచనలతో ఈ చీరలను రూపొందించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం ఆర్.పి రుమాండ్ల శారద, ఎస్ హెచ్ జి (ఓబి) మాలె అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు అండగా నిలుస్తోందని పులిమామిడి మమత తెలిపారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు కొత్త వస్త్రాలు అందించడం అభినందనీయమైన కార్యక్రమమని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.12వ వార్డులోని ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ద్వాక్రా మహిళలు స్రవంతి, కవిత, రాణి, ఈశ్వరమ్మ, అనంత, రుక్కమ్మ, శైలజ, లక్షి, ఆరిఫా,పాతిమ,గౌసియా బేగం, మల్లికా బేగం, నసీమ బేగం, తాయెరా బేగం,ప్రజలు, మహిళలు, స్థానిక నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందిరమ్మ చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వానికి మరియు కౌన్సిలర్ పులిమామిడి మమతకు కృతజ్ఞతలు తెలిపారు.

విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

14వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణి

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ సోమవారం రోజున 14వ వార్డులో చేయడం జరిగింది ముందుగా గ్రూప్ మహిళలకు అందించి మిగతా వారు కూడా అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా విచ్చేసిన మహిళలందరికీ పేరుపేరునా నమస్సుమాంజలి ఈ కార్యక్రమం వార్డ్ కౌన్సిలర్ ఉల్లిగడ్డల ఉమారాణి నాగరాజ్ ఆధ్వర్యంలో జరిగింది ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం ప్రతి ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని 14వ వార్డు కౌన్సిలర్ ఉల్లిగడ్డల ఉమారాణి నాగరాజ్ తెలియజేశారు

ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.జిల్లాలో డివిజన్ వారీగా, కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 05, ఆందోల్ డివిజన్‌కు 01, నారాయణఖేడ్ డివిజన్‌కు 9, జహీరాబాద్ డివిజన్‌కు 20 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుఅందజేత

- మండల బీజేపీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి

విజేత, గజ్వేల్ : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మండల బీజేపీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో సోమవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. మర్కూక్ గ్రామానికి చెందిన రెడ్డమైన నర్సింలు తండ్రి రాములు 28500 ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు రూపంలో విడుదలైన చెక్కును మండల బీజేపీ అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సాయి రెడ్డి సంజీవరెడ్డి, పుట్ట ఆంజనేయులు,శేఖర్, తులసి భాస్కర్, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

పాములపర్తిలో ర్యాలీగా అంగన్వాడి బడిబాట కార్యక్రమం

విజేత, గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాముల పర్తి గ్రామంలో సోమవారం మన ఊరు మన అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్లు సుజాత,సంతోష,జై మునిస పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ సర్పంచ్ భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ పిల్లల తల్లిదండ్రులతో కలిసి గ్రామ వీధుల గుండా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు బోధిస్తున్న ఉచిత,ఇంగ్లీష్,కథలు,ఆటలు,పాటలు,కిడ్స్ కేర్ ను తలపించే విధంగాచక్కటి,బోధన భోజనం,స్నాక్స్,గుడ్లు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రైవేట్ స్కూల్ వద్దు ప్రభుత్వ అంగన్వాడి ముద్దు అంటూ నినాదాలు చేశారు.అనంతరం పిల్లల తల్లులకు గుడ్లు,బాలామృతం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా,పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విజేత
నల్గొండ
నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి

బిఆర్ఎస్ కార్యకర్త సాగని నిరంజన్ మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

విజేత, దేవరకొండ : చందంపేట మండలం చిత్రియాల గ్రామనికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త సాగని నిరంజన్ మృత దేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ చిత్రియాల సర్పంచ్ చాట్ల చిరంజీవి, బిఆర్ఎస్ నల్ల చేల మూల సర్పంచ్ సత్య నారాయణ, సీనియర్ నాయకులు బోయన పల్లి రాములు గౌడ్, బి ఆర్ ఎస్ మాజీ గ్రామ శాఖ అప్పల రామ లింగం, చిన్న అంజయ్య, బోయపల్లి రజిని కాంత్, సత్యనారి , ఎరుకల సత్యం, కండె వెంకటయ్య, తుమ్మల వెంకటయ్య నిరంజన్, తుమ్మల చెన్నయ్య, పాపయ్య, వార్డు సభ్యులు మార్క్ యాదయ్య, సామల ముత్తయా, సారయ్య, రాసునూరి బలరాములు, బోయపల్లి అంజయ్య, ఎరుకల సత్యనారయణ, ఎరుకల శ్రీధర్ గౌడ్, సాగని వేణు, పాల్గొన్నారు

నూతన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం చేసిన సర్పంచ్

విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బిర్లా ఐలన్న గారి ఆదేశాను సారం దత్తాయపల్లి సర్పంచ్ జేరిపో తుల కర్ణాకర్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ మంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో గీతారెడ్డి హాజరైనారు ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ వార్డు సభ్యులు నల్ల రాజు దానబోయిన నవీన్ దానబోయిన రాణి పోచయ్య కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకలి వెంకటేష్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

నూతన ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం చేసిన ప్రభుత్వ అధికారులు

విజేత, దేవరకొండ : దేవరకొండ మండలం, శక్రు తండా గ్రామ పంచాయతీలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి గృహప్రవేశం చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేప డతామని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసింది రేవంత్ రెడ్డి అధ్యక్షతన నడుస్తున్న ఈ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తుంది దేవరకొండ నియోజకవర్గంలోని ఇండ్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వారి యొక్క ఆత్మ గౌరవాన్ని కాపాడుతామని దేవర కొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో కలెక్టర్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలంలోని జేతురం తండా, మల్కాపురం గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారుల సొంతింటి కలలు సాకార మ వుతున్నాయి. జేతురం తండా గ్రామపంచా యతీ పరిధిలో లకావత్ మౌనికకు మంజూరైన నూతన ఇందిరమ్మ ఇల్లును సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ ప్రారం భించగా, మల్కాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారి ఆదేశాల మేరకు సర్పంచ్ సొన్నాయిలా రఘు ఆధ్వర్యంలో సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇందిరమ్మ ఇళ్లు తమకు ఆత్మగౌరవం, భద్రత కల్పించాయని పేర్కొన్నారు. సర్పంచ్‌లు మాట్లాడుతూ అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, పేదల సంక్షేమానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో గీతారెడ్డి, హౌసింగ్ ఏఈ నరేష్, పంచాయతీ సెక్రటరీలు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పసిపిల్లల చావు కారణమైన వైద్య ఉద్యోగులపై చర్య తీసుకోవాలి - కౌన్సిలర్ మంచన్ పల్లి జ్యోతి సురేష్

విజేత,వికారాబాద్ ప్రతినిధి : వికారా బాద్ పట్టణంలోని మహావీర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో ఇద్దరు పసిపిల్లల మరణా నికి కారకులైన వారిపై కఠినంగా చర్య తీసుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ మంచన్ పల్లి జ్యోతి సురేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో వైద్యాధికారుల పర్యవేక్షణ లేని కారణంగా రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని జిల్లా కేంద్రమైన రోగులకు సరైన వైద్యం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫ లమైందని దాని కారణంగా అనేకమంది రోగులు గురవుతున్నారు. గత వారంలో పూడూరు మండల్ కడుమూరు గ్రామానికి చెందిన మనీషా అనే గర్భిణీ స్త్రీ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కాగా వైద్యుల నిర్లక్ష్యం కారణంగా విపరీతమైన రక్తస్రావం కావడంతో చేతులెత్తేసిన వైద్యులు వెంటనే గాంధీ ఆసుపత్రికి వెళ్ళమని బాధితులను పంపించడం జరిగింది. జిల్లా కేంద్రంలో మెరుగైన వైద్యం అందించేందుకు సరైన సదుపాయాలు లేక ఎమర్జెన్సీ సమయంలో హైదరా బాద్ కు తరలిస్తున్న సందర్భంలో అనే కమంది మరణాల గురవుతున్నారు . ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇలాంటి సంఘ టనలు కాకుండా చర్య తీసుకోవాలి.

ప్రజలు మద్యానికి బానిస కారాదు

* కుటుంబాన్ని రోడ్డు పాలు చేయరాదు
* రెండవ క్లాస్ మేజిస్ట్రేట్ మాయ బ్రహ్మ నరసింహ

విజేత , వికారాబాద్ ప్రతినిధి : మద్యానికి బానిస కారాదని, కుటుంబాలను రోడ్డు పాలు చేయవద్దు అని వికారాబాద్ రెండవ క్లాస్ మేసిస్ట్రీట్ మాయా బ్రమ్మ నర్సింహా అన్నారు. సోమవారం వికారాబాద్ కోర్ట్ ఆవరణలో కొంతమంది డ్రంక్ అండ్ డ్రైవ్ లొ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ తో మందలించారు. మద్యపాణం వల్ల ఎలాంటి లాభం లేదని సూచించారు. దానివల్ల మందు తాగడం వాళ్ళ రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని అన్నారు. మద్యం మత్తులో లేనిపోని కోట్లాటలు ఇలాంటి వాటివల్ల కుటుంబలలో ఆర్థిక ఇబందులు, రోడ్ ప్రమదాల వల్ల ఎన్నోకుటుంబాలు రోడ్డునప డ్డాయనీ తెలిపారు. మద్యానికి బానిస కారాదని అయన తెలిపారు.

సీఎమ్ ఓవర్సీస్ స్కాలర్షిప్ లకు దరఖాస్తులు

విజేత మేడ్చల్ ప్రతినిధి జూన్ 1: విదేశీ విశ్వవిద్యాల యాలలో పి. జి /డాక్టరేట్ కోర్స్ లను అభ్యసించడానికి స్కాలర్ షిప్ ల మంజూరు కొరకు అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులనుండి దరఖాస్తులను కోరుతు న్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని కాంతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.వి దేశీ విశ్వవిద్యాలయాలలో జనవరి ఒకటి 2026నుండి 30జూన్ 2026 మధ్యకాలంలో అడ్మిషన్ పొందిఉండా లని అన్నారు. అన్ని అర్హత ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్సైట్ లో కి వెళ్లి ఆన్లైన్లో జూన్ 30 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కాంతమ్మ సూచించారు.అలాగే జూలై 31లోగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాల యంలో విద్యార్థులు తమ ధ్రువ పత్రాలు, హార్డ్ కాపీలను సమర్పించాలని, దరఖాస్తు కాపీలను అందచేసే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు వ్యక్తి గతంగా తప్పనిసరిగా హాజరుకావాలని మేడ్చల్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కాంతమ్మ పేర్కొన్నారు.

నూతన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం చేసిన సర్పంచ్

విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలం వెంక టాపుర ం గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయక త్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలన్న గారి ఆదేశానుసారం వెంకటాపురం సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సామూహిక గృహప్రవే శాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ మంలో ఉప సర్పంచ్ ఉదయ్ రెడ్డి వార్డు సభ్యులు నార నాగరాజు పల్లెపాటి అనిల్ గుంటి లావణ్య నాగరాజు గ్రామ సెక్రెటరీ ధార మహేందర్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

టీజీఎస్ఆర్టిసి ఉద్యోగాలను ప్రభుత్వంలో విలీనం చేయాలి

విజేత, తాండూరు : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు టీజీఎస్ ఆర్ టి సి ఉద్యోగా లను ప్రభుత్వంలో విలీనం చేస్తూ తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ మైన జూన్ 2ను అపాయింట్మెంట్ డేగ ప్రకటించారు అని,తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా టీఎంయూ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి శ్రీ అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలో పిలుపు తో ముందు విలీనం ఆ తర్వాతే ఏదైనా అంటూ సోమవారం ఉదయం తాండూరు ఆర్టీసీ డిపో ముందు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. ఈ నిరస నలో టీఎంయూ సాంబూర్ సోమశేఖర్నాయకులు మోద్దీన్ , అంజిలయ్య మరియు తదితర నాయకులు డిపో సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గిర్జయిలో అగ్నిప్రమాదం.. రూ.2 లక్షల నగదు సహా రూ.5 లక్షల ఆస్తి దగ్ధం.

విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గిర్జయి గ్రామంలో ఆదివారం రాత్రికి ఆకస్మికంగా జరిగిన అగ్నిప్రమాదం ఓ కుటుంబాన్ని తీవ్ర నష్టంలోకి నెట్టింది. గ్రామానికి చెందిన కోవ లక్ష్మన్ (తండ్రి దేవరావు) నివాసంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంటి అంతటా వ్యాపించాయి. ప్రమాద సమయంలో పూజా గదిలో భద్రపరిచిన రూ.2 లక్షల నగదు పూర్తిగా కాలిబూడిదైంది. అలాగే బట్టలు, గృహోపకరణాలు, ధాన్యం, ఫర్నిచర్‌తో పాటు ఇతర విలువైన వస్తువులు కూడా మంటల్లో దగ్ధమయ్యాయి.అగ్నిప్రమాదాన్ని గమనించిన గ్రామస్థులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే ఇంట్లోని ఎక్కువ భాగం సామగ్రి అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో సుమారు రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకొని తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సామెర్ల రాజన్నకు ద్వారకానగర్ కాలనీవాసుల అభినందనలు

విజేత, మామడ : ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడుగా నియమితులైన సామెర్ల రాజన్నను నిర్మల్ కొండాపూర్ ద్వారకానగర్ కాలనీవాసులు ఆదివారం ఉదయం సన్మానించి అభినందలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ...ఇంతకాలం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా సేవలందించిన రాజన్న ఆలిండియా ఎస్సీ,ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ ప్రొటెక్షన్ సొసైటీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా నియమితుల వడం ఆనందంగా ఉందన్నారు.ఆయన్ను అభినందించినవారిలో కాలనీ అధ్యక్షుడు నరహరి, మాజీ అధ్యక్షుడు లింగన్న, షేక్ మౌలానా, పాటిల్ ప్రకాష్ రెడ్డి, రామకృష్ణ, రాజేష్, మంగళ్ సింగ్ తదితరులున్నారు.

జెడ్పీ సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు.

విజేత మామడ : జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సోమవారం జిల్లా పరిషత్ (జెడ్ పి పి) ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పలువురు కార్యాలయ ఉద్యోగులు శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ డి. శంకర్, సూపరింటెండెంట్ ఆర్. పోశెట్టి, సీనియర్ అసిస్టెంట్ షాహిద్ అహ్మద్, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ ధర్నాకు బయలుదేరిన ఆదివాసి నాయకుల ముందస్తు అరెస్టు

విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో సోమవారం ఆదివాసి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.మావల మండలంలోని కుమురం భీమ్ కాలనీ వాసులకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 2 తేదీల్లో హైదరాబాద్ ప్రజాభవన్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు బయలుదేరిన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉయికే సుదర్శన్, ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నైతం రమేష్, బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడు వడ్డీ ఉత్తమ్ తదితరులు ఉన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా తమ హక్కుల కోసం చేపట్టిన కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకోవడం అన్యాయమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

ధాన్యం ఇబ్బందుల పరిష్కారానికి చొరవ చూపండి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

విజేత, తాండూరు : వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో ధాన్యం రైతులకు ఇబ్బందులు రాకుండా పరిష్కారానికి చొరవ చూపాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు.సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దీపక్ తివారి గారిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి భేటి అయ్యారు. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గంలోని వరి ధాన్యం కొనుగోలు, వైద్యఆరోగ్యం, డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాలపై జిల్లా అధికారులతో కలిసి సమీక్షించారు.అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ధాన్యం నిల్వలు నిండుకోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్టాక్ పాయింట్ల నుంచి తరలింపు, ధాన్యం రైతులకు నిధులు త్వరగా జమ చేసే విధంగా అధికారులను అదేశించాలని విజ్ఞప్తి చేశారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రులలో సౌకర్యాలు, వైద్యుల ఖాళీలను భర్తి చేసేలా చూడాలని కోరారు . అదేవిధంగా తాండూరు నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏసీఎల్‌బీ ఉమా శంకర్ ప్రసాద్, ఏసీ రెవెన్యూ వెంకటేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్,
కొమురంభీం ఆసిఫాబాద్

అడవుల పరిరక్షణ అందరి బాధ్యత
- న్యాయవాది పంద్రం శంకర్

విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామపంచాయతీలో అటవీ శాఖ బోథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా న్యాయవాది పంద్రం శంకర్ పాల్గొని గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, పర్యావరణ అటవీ ప్లాస్టిక్ నివారణ, అటవీహక్కుల గురించి గ్రామస్తులకు అవగాహన కల్గించడం జరిగింది. ఎఫ్బిఓ నాగోరావ్ మాట్లాడుతూ, అడవిలో దొరికే ఇప్పపువ్వు, తునికాకు, సేకరిస్తూనే, అటవి సంపదను పరిరక్షణ చేయాలనీ పిలుపునిచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ, ఎఫ్బిఓ లు వసంత రావు, బిట్ ఆఫిసర్స్ అనిల్, రాజేష్, రాజేశ్వరి, నాగోరావ్, సెక్రటరీ మితున్, సర్మేడి ఆడే భీంరావ్, మాజీ సర్పంచ్ గోపాల్, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

విజేత, మామడ మండలంలోని కమల్కోట గ్రామానికి బదిలీపై నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీలతను సోమవారం కమల్కోట గ్రామ సర్పంచ్ రావుల ముత్యంరెడ్డి పాలకవర్గంతో, గ్రామ పంచాయతీ సిబ్బంది,విడిసి సభ్యులతో కలసి స్వాగతం పలికి శాలువాతో సత్కరించి సన్మానించారు.గతంలో కార్యదర్శిగా సేవలందించిన నవీన్ కుమార్ పెంబి మండలంలోని రాంనగర్ గ్రామానికి బదిలీ అయ్యారు.

తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్లు.. అధికారుల పరిశీలన..

విజేత, మామడ : యాసంగి 2026 సీజన్ ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ తుది దశకు చేరుకుందని అధికారులు వెల్లడించారు. సోమవారం రోజున మండల తహసీల్దార్ శ్రీనివాస్ రావు,జిపిఓ రాజేందర్, ఏటీఎం సునంద,సీసీ రాములు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ మూడు రోజులలో మండలంలోని కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు పూర్తి అవుతాయని తెలుపడం జరిగింది.

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

ప్రజావాణికి 148 ఫిర్యాదులు

విజేత, నిజామాబాద్ ప్రతినిధి ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 148 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన పరేడ్ గ్రౌండ్

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను అన్ని విధాలుగా ముస్తాబు చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీ.ఆర్.ఓ గీత ఇప్పటికే అధికారులతో సమీక్ష నిర్వహించి వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 8.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకుముందు వినాయకనగర్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ముఖ్య అతిథితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలలో లోటుపాట్లకు తావులేకుండా, పరేడ్ మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వం అట్టహాసంగా ఈ వేడుకలను చేపడుతున్న నేపథ్యంలో మరింత విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

వెంచర్ల పేరుతో బొంతపల్లికుంట, మొగుళ్ళవంపు, అలిమియకుంటలు నాశనం

- ప్రజావాణిలో చెరువు, కుంటలను రక్షించాలంటూ వినతి పత్రం సమర్పణ.
- సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావలి సురేష్.

విజేత, ఇబ్రహీంపట్నం సిపిఐ (భారత కమ్యూనిస్టు పార్టీ) ఇబ్రహీంపట్నం మండల కమిటీ అధ్యర్యంలో సోమవా రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావా ణి కార్యక్రమంలో మున్సిపాలిటీలో అక్రమ లేఅవుట్లు బోంత పల్లి కుంట – మొగుళ్ళవంపు కుంట, అలిమియాకుంట నుండి గోశాల వరకు ఉన్నా సాగునీటి పరివాహక ప్రాంతం విద్వాంసం సృష్టిస్తున్న వెంచర్ల పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సిపిఐ మండల కార్యదర్శి కావలి సురేష్ మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నంలో సాగునీటి, తాగునీటికి ప్రధాన వనరులుగా ఉన్న బోంతపల్లి కుంట – మొగుళ్లవంపు కుంట– అలిమీయకుంట మీదుగా గోశాల వరక నీటి పరివాహక ప్రాంతం. ఇది ఇబ్రహింపట్నంలో సాగు– త్రాగు నీటికి ప్రధాన వనరు. నేడు నవభూమి రియల్ వ్యాపార సంస్థ బొంతపల్లి కుంటను, నీటి పరివాహక ప్రాంతం ద్వంసం చేస్తున్నారు. ప్రస్తుతంవీటి పరిధిలో మట్టి నింపడం, ప్లాట్లు చేయడం, అక్రమ నిర్మాణాలు చేయడంతో నీటి ప్రవాహానికి ఆటకం ఏర్పడుతుంది. భవిషత్తులో వరదలు, ముప్పు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ప్రభుత్వ భూములు, కుంటలు, చెరువులు, కాల్వల పరిరక్షణణకు విఘాతం కలిగిస్తుంది. అందువల్లన సంబంధితా రెవెన్యు, ఇరిగేషన్, మున్సిపాల్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి విచారణ జరిపించి, అమ లేవుట్ల పై చట్టపరమైన చర్చలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇంటి గడపలో ఆనందం

- గృహప్రవేశ వేడుకల్లో మానాల మోహన్ రెడ్డి

విజేత, ఏర్గట్ల, జూన్ 1 : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం పేదల సొంతింటి కలలను సాకారం చేస్తోందని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఏర్గట్ల మండలంలోని తాళారాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించిన నూతన గృహాల గృహ ప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానాల మోహన్ రెడ్డి, లబ్ధిదారులైన కర్ణల కుటుంబ సభ్యులు, లావణ్య ,ఖడ్గం ప్రమీలల కొత్త ఇళ్లను సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో గౌరవంగా జీవించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గృహప్రవేశం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, జిల్లా జనరల్ సెక్రటరీలు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమార్కులకు చీతా ఫోర్స్ షాక్

- తడపాకల పెద్దవాగులో జెసిబి, నాలుగు ట్రాక్టర్లు పట్టివేత".

విజేత, ఏర్గట్ల, జూన్ 1: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు సి.సి.ఎస్ ఏసీపీ ఇన్‌చార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ బృందాలు అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయి.ఈ నేపథ్యంలో సోమవారం ఏర్గట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని తడపాకల పెద్దవాగు ప్రాంతంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారంతో చీతా ఫోర్స్ సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. దాడిలో అక్రమ ఇసుక తవ్వకాలకు వినియోగిస్తున్న ఒక జేసీబీ యంత్రంతో పాటు నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.ప్రకృతి వనరులను అక్రమంగా దోచుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి విచారణ నిమిత్తం ఎరుగట్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు.అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా కార్యకలాపాలపై నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక దృష్టి సారించిందని అధికారులు తెలిపారు. పర్యావరణానికి, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు లేదా రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

- లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహ ప్రవేశాల మహోత్సవం నిజామాబాద్ జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభో త్సవాలు చేసిన నేపథ్యంలో, నిజామాబాద్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోనూ ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే సంప్రదాయబద్ధంగా గృహ ప్రవేశాలు చేయించారు. ఇందులో భాగంగానే మోపాల్ మండలం కులాస్పూర్ లో చిక్కాల లక్షి , రామడుగు సాయమ్మ, ఎస్. మేఘన, బి.ముత్తెన్న అనే లబ్ధిదారుచే నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సామూహిక గృహ ప్రవేశాలు చేయించారు. రంగురంగుల పూలతో, మామిడి తోరణాలతో, అందమైన రంగవల్లులతో ఇందిరమ్మ ఇళ్లను చూడచక్కని రీతిలో లబ్ధిదారులు ముస్తాబు చేసుకుని తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్మూర్ నియోజకవర్గంకు సంబంధించి డొంకేశ్వర్ మండలం అన్నారంలో స్థానిక శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ లబ్ధిదారులచే గృహ ప్రవేశాలు చేయించారు. అదేవిధంగా బోధన్ నియోజకవర్గం పరిధిలోని నవీపేట, ఎడపల్లి, బోధన్, బోధన్ రూరల్, వర్ని మండలాల్లో, నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్ కు సంబంధించి 8వ డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా, గ్రామ గ్రామాన లక్ష ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించుకోవడం ఎంతో గొప్ప విషయం అని, ఇది తెలంగాణ పండుగ అని అభివర్ణించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేస్తోందని అన్నారు. దేశంలోనే మరెక్కడా లేని విధంగా ఇళ్ల నిర్మాణాల కోసం ఒక్కో ఇంటికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తోందని గుర్తు చేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోనే ప్రభుత్వ తోడ్పాటుతో దాదాపు వెయ్యి ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. కులాస్ పూర్ గ్రామానికి మొదటి విడతలో 47 గృహాలు మంజూరు చేశామని, ప్రస్తుతం మలి విడతలో అర్హులైన మరింత మందికి మంజూరు చేస్తామని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ కూడు, గూడు, గుడ్డ కనీస అవసరాలని గుర్తించిన ప్రభుత్వం ఈ దిశగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తోందని, నాణ్యతతో కూడిన ఇందిరమ్మ చీరలు అందిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ, సామాజిక న్యాయాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని కొనియాడారు. నిజామాబాద్ జిల్లాలో మొత్తం 3304 ఇళ్లలో గృహ ప్రవేశాలు జరుపుకుంటున్నామని వివరించారు. లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకతను పాటిస్తూ, అర్హులైన వారికి ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. వివిధ దశలలో నిర్మాణాలలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని, బిల్లులను ప్రభుత్వం వెంట వెంటనే మంజూరు చేస్తోందని అన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, అందుకే అన్ని సంక్షేమ పథకాలను వారి పేరిటే aమంజూరు చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి ధృవ పత్రాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీ.ఆర్.ఓ గీత, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ బాడ్సీ శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, హౌసింగ్ అధికారులు రాజ్యలక్షి , నివర్తి, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, గ్రామ సర్పంచ్ జనార్ధన్, ఎంపీడీఓ రాములు నాయక్, తహసీల్దార్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పునాది ఇందిరమ్మ ఇల్లు - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

విజేత, తాండూరు : వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి గారి నివాసంలో మీడియాతో మాట్లాడుతూ...ఆ రోజు (ఎన్నికల ప్రచారంలో) పేదలకు ఇళ్లు ఇస్తాం అన్నాం. మొదటి విడతలో నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇండ్లు మంజూరు చేశాం.700-800 ఇండ్లు పూర్తయ్యాయి. ఇంకా కొన్ని వివిధ దశల్లో ఉన్నాయి.ఇప్పుడు రెండవ విడతలో భాగంగా 1500 ఇందిరమ్మ ఇండ్లు మరియు రూఫ్ రీప్లేస్మెంట్ కోసం 500 ఇండ్లు (2 లక్షలు ఇంటికి) మొత్తం 2,000 ఇండ్లు మంజూరు చేయబోతున్నాం.ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు. పేద కుటుంబాలకు భద్రత, గౌరవం, స్థిరమైన భవిష్యత్తును అందించే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క సంక్షేమ కార్యక్రమం. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులుగా మేము పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నాం.తెలంగాణ ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది.లబ్ధిదారుల ఎంపికలో రాజకీయాలు, వ్యక్తిగత అభిరుచులకు తావు లేకుండా పారదర్శక విధానాన్ని అనుసరిస్తున్నాము.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది కానీ, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు.ఇందిరమ్మ ఇళ్లు లేని ఊళ్ళో ఓటు అడగను అని చెప్పిన, దానికి కట్టుబడి ఉంటా.కోట్పల్లి ప్రాజెక్ట్ ను గత పాలకులు ఎవరు పట్టించుకోలేదు.నేను గెలిచాక 50 శాతం పనులు పూర్తి చేయించాను, త్వరలో 14 గ్రామాలకు 10,000 ఎకరాలకు సాగునీరందిస్తాం.తాండూరు - వికారాబాద్ రోడ్డు పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి.నియోజకవర్గంలో అన్ని రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయి.విద్యార్థుల కోసం ATC ప్రారంభించాం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన చేశాం.నాడు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు, నేడు రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల రేషన్ కార్డులు అందించాం.ధనవంతులు తినే సన్నబియ్యం నేడు పేదలకు రేషన్ కార్డు ద్వారా అందిస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్, మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు అంజయ్య, నర్సింలు, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మండల సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్డు కోసం కరీంనగర్ కలెక్టరేట్ వద్ద గ్రామస్తుల ఆందోళన

విజేత కరీంనగర్ ప్రతినిధి : నేషనల్ హైవే పక్కన సర్వీస్ రోడ్డు నిర్మించాలని కోరుతూ మానకొండూరు మండలం ఈదుల గట్టపల్లి గ్రామస్తులు సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ను ముట్టడించారు ఈ క్రమంలో పోలీసులు గ్రామస్తుల మధ్య తోపులాట జరిగింది ఆందోళన కారుల వద్దకు అదునపు కలెక్టర్ చేరుకొని వారిని సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామస్తులు కలెక్టరేట్ చిత్రమిస్తాకు వినతి పత్రం సమర్పించారు.

వేసవి సెలవుల ముగింపు నేపథ్యంలో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ - ఏర్పాట్లను పరిశీలించిన ఈవో

విజేత కరీంనగర్ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వేసవి సెలవులు ముగింపు దశకు చేరుకోవడంతో విద్యార్థులు తిరిగి పాఠశాలలు, హాస్టళ్లకు వెళ్లే ముందు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఉదయం నుంచే భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రుద్రాభిషేకం, అన్నపూజ, నిత్య చండీహోమం, నిత్య కల్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చన, ఆకుల పూజ తదితర విశేష పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ ఈవో ఎల్. రమాదేవి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.ఆలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం, కోడె మొక్కుల క్యూలైన్ల వద్ద ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూలైన్లు, ఇతర సౌకర్యాలపై అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూకోడెలకు దారాలతో అల్లిన దండలు వేయరాదని, కొబ్బరికాయలను ఎక్కడపడితే అక్కడ కొట్టకుండా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్థలంలోనే కొట్టాలని భక్తులకు సూచించారు. దీంతో ఇతర భక్తులకు ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రత కూడా కాపాడబడుతుందని తెలిపారు.అలాగే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.భక్తుల రద్దీ మధ్య ఆలయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు చేయడంతో భక్తులు స్వామివారిని ప్రశాంతంగా దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

ఉత్తమ సేవా పథకంకు ఇబ్రహీంపట్నం ఏసిపి, సేవా పథకాని ఎస్ హెచ్ ఓ ఎన్నిక

- రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని నేడు అవార్డులు అందుకొనిన పోలీస్ అధికారులు.

విజేత, ఇబ్రహీంపట్నం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పథకానికి, సేవ పథకానికి ఎంపికతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన అధికారులను గుర్తిస్తూ "ఉత్తమ సేవా పథకం", "సేవా పథకం" ప్రదానం చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి) కె.పి.వి.రాజు ఉత్తమ సేవా పథకానికి, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఎం.మహేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సేవా పథకానికి ఎంపిక అయ్యారు. వీరు విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజా శాంతి పరిరక్షణలో చేసిన విశిష్ట సేవలు, అలాగే కేసుల దర్యాప్తులో చూపిన సమర్థతను పరిగణనలోకి తీసుకొని ఈ గౌరవాన్ని అందజేయడం జరుగుతున్నది. ఈ సంధర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ లోని ఉన్నత అధికారులు అవార్డు గ్రహితలను అభినదించడం జరిగింది.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో వికారాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరూ విద్యార్థులు ఎంపిక

- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

విజేత,వికారాబాద్ ప్రతినిధి : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో లక్కీ డీప్ ద్వారా ఎంపికైన విద్యార్థులు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వికారాబాద్ జిల్లా2026-27 సంవత్సరమునకు వికారాబాద్ జిల్లా లో ఎస్సీ విద్యార్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు 1 వ తరగతి లో ప్రవేశము కొరకు లక్కీ ద్వారా విద్యార్థులను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఐఏఎస్ లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు .మళ్ళా చరణ్ తండ్రి మాలా గోవింధప్ప, గ్రామం మిట్టబాస్పల్లి, మండలం తాండూర్, వికారాబాద్ జిల్లా. తలారి తేజస్విని తండ్రి తలారి జగన్, గ్రామం,ఎన్కతల మండలం మొమిన్ పేట్ వికారాబాద్ జిల్లాజిల్లా నుండి ఇద్దరు విద్యార్థులను జిల్లా అడిషనల్ కలెక్టర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జిల్లా వెనుక బడిన తగతుల అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

ప్రగతి విద్యా నికేతన్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

విజేత కరీంనగర్ : రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని ప్రగతి విద్యానికేతన్ పాఠశాల 2000-01 పదవ తరగతి విద్యార్థులు సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని కరీంనగర్ లోని సంగీత ఇన్ వేదికగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు ప్రిన్సిపాల్ అన్నదానం రాధాకృష్ణ ఉపాధ్యాయులు బిబి రమణ అట్ల శ్రీనివాస్ రెడ్డి ఈదులై ఆంజనేయులు నాగమణి హాజరై విద్యార్థులను అభినందించి వారి జ్ఞాపకాలను గుర్తు చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులను మెమెంటో శాలువాలతో సన్మానించారు

మెగా దగా పై సమరభేరి కార్యక్రమానికి కొత్తపాలెం యూత్

విజేత గోపాలపట్నం : మెగా డిఎస్సి పేరుతో కూటమి ప్రభుత్వం చేస్తున్న మెగాదగా పై రాష్ట్ర వైఎస్సార్ యువజన విభాగం సోమవారం భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది, వైఎస్సార్ సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమం సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా పరిషత్ కూడలి నుండి ప్రారంభమై కలెక్టరేట్ కూడలివరకూ నిరసనతొ భారీ ర్యాలీ గా తరలి వెళ్లారు,నిరసన కార్యక్రమం అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు,ఈ కార్యక్రమానికి విశాఖ పశ్చిమ నియోజకవర్గం 89 వ వార్డు యూత్ విభాగం అధ్యక్షుడు కాళ్ల మురళి ఆధ్వర్యంలో సుమారు వందమంది యువకులు తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు, కార్యక్రమంలో దగా డిఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని యువత డిమాండ్ చేసింది, కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెంబకూరులో ముమ్మరంగా పారిశుద్ధ్యపనులు

విజేతరామసముద్రం : మండలంలోని చెంబకూరు మేజర్ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రెడ్డి శేఖర్, పి హెచ్ సి స్టాఫ్ టి. వి రమణ ఆధ్వర్యంలో కార్మికులచే పారిశుద్ధ్య పనులు చేపట్టారు, సోమవారం పాఠశాల రోడ్డు లోని మార్కెట్ వద్ద కాలువలను శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం పనులు చేసి కాలువలు వద్ద దోమలు ప్రబలుకుండా ఉండేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను అధికారులు పర్యవేక్షించారు.పంచాయతీ సెక్రటరీ రెడ్డిశేఖర్, రమణ ప్రజలతో మాట్లాడుతూ మన వీధి, మన గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయారాదని, ప్రతి రోజు ఉదయాన్నే కార్మికులు వచ్చి చెత్త సేకరించడాని వస్తారని ఆ వాహనంలో వేయాలని వారికి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పంచాయతీ సెక్రటరీ రెడ్డి శేఖర్, పి హెచ్ సి రమణ, ఎం పి హెచ్ వో కుతిజ, కార్మికులు పాల్గొన్నారు.

దిగువపేట లో కొలువైన శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు

విజేత రామసముద్రం

అన్నమయ్య జిల మండల కేంద్రంలోని దిగువ పేటలో వెలిసిన శ్రీ పార్వతి సమేత శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి, స్వామి వారికి ప్రీతి మైన రోజు సోమవారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయ శుద్ధి చేసి శ్రీ పార్వతి సమేత చంద్రశేఖర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు, అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాధాలు అందజేశారు.ఆలయం వద్ద భక్తులు అన్నదానం నిర్వహించారు.స్వామి వారిని దర్శించుకున్న సాఫ్ట్ వేర్ కుమార్ నాయుడు,రామచంద్రారెడ్డి,సాయి, దేవా, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కోకో సిటీపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి..

- ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్..

విజేత,ఏలూరు ప్రతినిధి : ఏలూరు జిల్లా పరిధిలో కోకో సిటీ ఏర్పాటు చేస్తామని కోకో రైతులకు ఆశలు కల్పించి తూర్పుగో దావరి జిల్లాలో ఏర్పాటు చేస్తామని ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించడం వలన ఇక్కడ రైతుల ఆశలపై నీళ్లు చల్లిన పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివారం ఏలూరు అన్నే భవనంలో అయన కోకో రైతుల సమస్యలపై మాట్లాడారు.కోకోసిటీ ఏలూరు జిల్లాకు ఒక వరం అంటూ ప్రచారం చేసి ఇక్కడ ఏర్పాటు చేయకపోవడంపై ఇంతవరకు స్పష్టమైన ప్రకటన చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. రెండు చోట్ల భూమి పరిశీలిన పేరుతో ప్రజా ప్రతినిధులు, అధికారులు హడావుడి చేశారని గుర్తు చేశారు.ప్రస్తుత సీజన్లో తగిన ధర రాకపోవడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. కోకో సిటీ వస్తుంది. ధర పెరుగుతుంది అని ప్రచారం చేసి ఏలూరు జిల్లా పరిధిలో కోకోసిటీ ఏర్పాటు చేయకపోవడంపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.

ఏపీలో ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 65కి పెంపు..?

- విద్యాశాఖ అధికారి వ్యాఖ్యలతో కొత్త చర్చ..!
- ఏపీలో ఉద్యోగుల పదవీ విరమణ వయసుపై మళ్లీ చర్చ
- వయసును 65 ఏళ్లకు పెంచే అవకాశం ఉందన్న విద్యాశాఖ అధికారి
- నెల్లూరు జిల్లాలో ఓ సన్మాన సభలో జేడీ మువ్వా రామలింగం వ్యాఖ్యలు

విజేత, ఏపీ బ్యూరో: ప్రస్తుతం రాష్ట్రంలో 62 ఏళ్లుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసుఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు మరోసారి పెరగనుందా..? ఈ అంశంపై కొంతకాలంగా జరుగుతున్న చర్చకు విద్యాశాఖ ఉన్నతాధికారి చేసిన వ్యాఖ్యలు మరింత బలాన్నిచ్చాయి. ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచే అవకాశం ఉందని విద్యాశాఖ మౌలిక సదుపాయాల జాయింట్ డైరెక్టర్ (జేడీ) మువ్వా రామలింగం పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కావలి డిప్యూటీ డీఈవో ఎం. హరిప్రసాద్ పదవీ విరమణ సన్మాన సభలో మువ్వా రామలింగం ఈ వ్యాఖ్యలు చేశారు. రిటైర్ అవుతున్న హరిప్రసాద్ మరో నాలుగు నెలలు సర్వీసులో ఉంటే బాగుండేదని, ఎందుకంటే ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 65 ఏళ్లకు పెరిగే సూచనలు ఉన్నాయని తెలిపారు.ఈ సమయంలో ఓ స్కూల్ హెడ్‌మాస్టర్ కలుగజేసుకుని, శాఖాపరమైన ఒత్తిళ్లతో ఉన్నామని, తమకు సర్వీసు వయసు పొడిగింపు వద్దని అన్నారు. దీనిపై స్పందించిన రామలింగం, పైకి అలా అన్నా ఉద్యోగ కాలం పెరిగితే కొనసాగేందుకే అందరూ ఇష్టపడతారని బదులిచ్చారు. తన వరకు మరో పదేళ్లయినా, అంటే 72 ఏళ్ల వరకు పనిచేసేందుకు సిద్ధమని ఆయన చెప్పడం గమనార్హం.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 ఏళ్లుగా ఉంది. గతంలో ప్రభుత్వం ఈ వయసును పెంచినప్పుడే ఉద్యోగుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికీ, కీలక స్థానంలో ఉన్న అధికారి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు ఉద్యోగ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం నిజంగా ఈ దిశగా నిర్ణయం తీసుకుంటే ఉద్యోగులు ఎలా స్పందిస్తారో చూడాలి.

మే నెలలో తిరుమలకు పోటెత్తిన భక్తులు..

- తిరుమల శ్రీవారికి రికార్డు స్థాయి ఆదాయం
- వేసవి సెలవులతో భారీగా తరలివచ్చిన భక్తులు
- 25 లక్షల మందికి పైగా భక్తులకు స్వామివారి దర్శనం
- హుండీ ద్వారా 120 కోట్లకు పైగా కానుకలు
- 12 లక్షల మందికి పైగా తలనీలాలు సమర్పణ

విజేత, తిరుపతి ప్రతినిధి : తిరుమల శ్రీవారి ఆలయానికి మే నెలలో భక్తులు పోటెత్తారు. వేసవి సెలవులు, విద్యాసంస్థలకు విరామం కావడంతో దేశవిదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో మే నెల లో శ్రీవారి దర్శనాలు, హుండీ ఆదాయం, తలనీలాల సమర్పణలో కొత్త రికార్డులు నమోదైనట్లు టీటీడీ తాజాగా గణాంకాలను విడుదల చేసింది.టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం మే నెలలో మొత్తం 25,46,168 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, భక్తుల రద్దీ తగ్గలేదు. రద్దీకి అనుగుణంగా టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా సర్వదర్శనం భక్తులు వేచి ఉండే కంపార్ట్‌మెంట్లలో నిరంతరాయంగా తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు అందించి వారికి ఇబ్బంది కలగకుండా చూసింది.స్వామివారిపై తమకున్న భక్తిని భక్తులు కానుకల రూపంలో సమర్పించారు. మే నెలలో శ్రీవారి హుండీ ద్వారా రికార్డు స్థాయిలో 120.28 కోట్ల ఆదాయం లభించింది. ఒకే నెలలో ఈ స్థాయిలో ఆదాయం రావడం తిరుమల చరిత్రలోనే అరుదు. నగదుతో పాటు బంగారం, వెండి ఆభరణాలను కూడా భక్తులు పెద్దఎత్తున సమర్పించారు. ఇక, మే నెలలో 12,29,773 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

రాజమండ్రికి మరో మణిహారం కానున్న మహాలక్ష్మి మార్కెట్

- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శరవేగంగా నిర్మాణం...
- మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గోరంట్ల..

విజేత, రాజమండ్రి ప్రతినిధి : రాజమండ్రికి మరో మణిహారం మహాలక్ష్మి మార్కెట్ అవుతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. సోమవారం మోరంపూడి జంక్షన్ వద్ద ఉన్న మహాలక్ష్మి మార్కెట్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గోరంట్ల పరిశీలించారు. ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శర వేగంగా మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, సుమారు 400 షాపులతో అన్ని రకాల వ్యాపార సంస్థలతో అతి పెద్ద మార్కెట్ గా అవతరించబోతుందని తెలిపారు. పార్కింగ్, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి సదుపాయాలతో మోడ్రన్ మార్కెట్ గా అవుతుందని, రాబోయే రోజుల్లో సిటీ నలుమూలల నుండి అనేక వ్యాపారాలు ఇక్కడికి వస్తాయని ఆయన అన్నారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుతూ వ్యాపారాలు మరియు వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మహాలక్ష్మి మార్కెట్ అధ్యక్షులు నిమ్మలపూడి గోవిందు, కార్యదర్శి గొల్లపూడి కామేశ్వరరావు, కోశాధికారి భవర్లాల్,గౌరవ సలహాదారులు కూర్మదాసు ప్రభాకర్, కోటా సుబ్రహ్మణ్యం, వల్లేపల్లి బాబు ఖాన్ చౌదరి, చల్లా శివ, నాగేంద్ర, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

గోదావరి డెల్టాకు ఖరీఫ్ సాగునీటి విడుదల..

- మంత్రి కందుల దుర్గేష్
- రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందస్తు నీటి విడుదల..
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో బ్యారేజీ మరమ్మతులకు 148 కోట్లు..

విజేత, రాజమహేంద్రవరం ప్రతినిధి : స్థానిక సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద ఆదివారం ఖరీఫ్ సీజన్ సాగునీటి విడుదల కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి కందుల దుర్గేష్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని గోదావరి జలాలను కాలువలకు విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే గోదావరి డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. తూర్పు డెల్టా కాలువ ద్వారా సుమారు 85 వేల ఎకరాలకు, నిడదవోలు, కొవ్వూరు కాలువల ద్వారా మరో 41 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నదని చెప్పారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో రైతులు నాట్లు ముందుగానే వేసుకొని పంటలను రక్షించుకోవాలని సూచించారు. ముందస్తు నీటి విడుదల వల్ల పంట త్వరగా చేతికొచ్చి రైతులు నష్టాల నుంచి బయటపడతారని పేర్కొన్నారు.గత ప్రభుత్వం గోదావరి డెల్టాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ గేట్ల మరమ్మతులకు నిధులు కేటాయించలేదని మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బ్యారేజ్ గేట్ల మరమ్మతుల కోసం 148 కోట్లు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కాలువల మరమ్మతుల కోసం మరో 13 కోట్లు విడుదల చేసి, సాగునీటి సంఘాల ద్వారా 80 శాతం పనులు చేపట్టినట్లు వెల్లడించారు.రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి, 24 గంటల్లోనే వారి ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు నెలల తరబడి చెల్లింపుల కోసం ఎదురుచూడాల్సి వచ్చేదని, ప్రస్తుతం రైతు కేంద్రిత పాలన సాగుతోందన్నారు.రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ మాట్లాడుతూ రైతు బాగుంటే గ్రామం, రాష్ట్రం, దేశం బాగుంటుందనే సిద్ధాంతంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు ముందస్తుగా సాగునీరు అందించడం ప్రభుత్వం రైతుల పట్ల కలిగిన నిబద్ధతకు నిదర్శనమన్నారు.కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యారేజ్ మరమ్మతులు, కాలువల పునరుద్ధరణ పనులు సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ నీటి విడుదల ద్వారా కాకినాడ జిల్లా పరిధిలో 1,37,838 ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి రానుందని తెలిపారు.అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్‌లో 117 గేట్లను కొత్తవిగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం 150 కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తగ్గించి రైతులకు మేలు చేకూర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి విడుదలకు వార్షిక ప్రణాళిక రూపొందించిన ముఖ్యమంత్రి నిర్ణయాల ఫలితంగానే నేడు ధవళేశ్వరం నుంచి నీటి విడుదల జరుగు తోందన్నారు. 1847లో గోదావరి ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సర్ ఆర్థర్ కాటన్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గోదావరి జలాల పరిరక్షణ కోసం పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో 100 కోట్ల నిధుల కేటాయింపుకు హామీ లభించిందన్నారు. గోదావరి కాలుష్య నివారణ, బ్యారేజ్ పరిరక్షణ, సాగునీటి సదుపాయాల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.గోదావరి ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మూరలశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ, ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి ఈస్టర్న్ డెల్టాకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంత పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు పాల్గొనడం పట్ల ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.వెస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురళీకృష్ణరాజు మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే సాగునీటిని విడుదల చేయడం అభినందనీయమన్నారు. గోదావరి డెల్టా పరిధిలోని రైతులు నీటిని పొదుపుగా వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. సాగునీటి వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న బ్యారేజ్, కాలువల మరమ్మతు పనులు రైతాంగానికి దీర్ఘకాలికంగా మేలు చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మూరల శెట్టి సునీల్ కుమార్, వెస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మురళీ కృష్ణ రాజు, ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు చీఫ్ ఇంజనీర్ చినబాబు, ధవళేశ్వరం ఎస్ ఈ జి. శ్రీనివాస్ రావు, హెడ్ వర్క్స్ ఎస్ ఈ శ్రీనివాస్, ఈ ఈ రామ కృష్ణ, విజ్జేశ్వరం ఈ ఈ రమేష్ బాబు, రైతులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం విజ్జేశ్వరం గ్రామంలో నిర్వహించిన ఖరీఫ్ సాగునీటి విడుదల కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లింగంగుంట్లలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి : ఆరుగురి అరెస్ట్

విజేత లింగంగుంట్ల : చిలకలూరిపేట రూరల్ గ్రామ పరిధిలోని లింగంగుంట్ల చెరువు రోడ్డులో కోత ముక్క పేకాటాడుతున్న ఆరుగురు వ్యక్తులను రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 7,300 నగదు, 52 పేకముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

విజేత పోలవరం : పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు నేరుగా పింఛన్లను అందజేశారు.శాప్ డైరెక్టర్ జగదీశ్వరి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సకాలంలో అందజేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ముఖాల్లో ఆనందం చూడటమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి పాలనలో నిత్యం సంక్షేమ పండగే : ప్రత్తిపాటి

- సామాజిక పింఛన్ల పంపిణీలో చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారు
- చంద్రబాబు పాలన, పనితీరు చూసి జగన్ సిగ్గుపడాలి
- జగన్ దుర్మార్గపు, విధ్వంస పాలనను ప్రజలు ఇప్పటికీ ఛీకొడుతున్నారు
- డీఎస్సీలో అక్రమాలు జరిగినట్టు జగన్ కు కలొచ్చిందా? ఆత్మలు చెప్పాయా?
- ఎన్డీయే ప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటే రాష్ట్రంలో ఆర్థిక అసమానతలే ఉండవు
- పేదల సేవలో పాల్గొని లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు అందించిన ప్రత్తిపాటి
- రూ.30 లక్షలతో నిర్మించనున్న బధిర పాఠశాలకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి

విజేత గణపవరం : 1వ తేదీ వచ్చిందంటే రాష్ట్రంలో పండగ వాతావరణం, కోలాహలం కనిపిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు అండగా నిలుస్తున్న తీరు. సామాజిక పింఛన్ల పంపిణీ చూసి జగన్ సిగ్గుపడాలని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. సోమవారం ఆయన పట్టణంలోని 25, 26 వార్డులతో పాటు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడు, నాదెండ్ల మండలం గణపవరం, అప్పాపురంలో సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలు, అధికార యంత్రాంగం పనితరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం గణపవరం బీసీకాలనీలో రూ.30 లక్షలతో నిర్మించనున్న బధిర పాఠశాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం అప్పాపురంలో చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి, చివరిగా చిలకలూరిపేట మండలం గొట్టిపాడులో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈర్ష్యా ద్వేషాలు, దురాలోచనలు వీడితేనే జగన్ కు రాజకీయ భవిష్యత్చంద్రబాబు ప్రభుత్వం ప్రతినెలా పింఛన్లకే రూ.2,728 కోట్లు ఖర్చుచేస్తోందని, 62.76 లక్షల మందికి సామాజిక పింఛన్లు అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు పనితీరు, పాలనను చూసి రోజురోజుకీ జగన్ లో అసూయాద్వేషాలు పెరిగిపోతున్నాయని, తాను తప్ప మరెవరూ ముఖ్యమంత్రిగా ఉండకూడదన్న దురాలోచన వీడితేనే ఆయనకు రాజకీయ భవిష్యత్ ఉంటుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. పింఛన్లు తొలగించారని కావాలనే జగన్ దుష్ప్రచారం చేస్తున్నాడని, ప్రభుత్వం అర్హులెవరికీ పింఛన్లు నిలిపివేయలేదన్నారు. డీఎస్సీపై జగన్ దుష్ప్రచారం క్షమించరాని తప్పిదమన్నారు. ఏదో ఒకరకంగా రాష్ట్రంలో అలజడి, అశాంతి రేపాలన్న లక్ష్యంతోనే జగన్..వైసీపీ పనిచేస్తున్నాయన్నారు. ఐదేళ్లు జగన్ సాగించిన విధ్వంస, అరాచక పాలన తలుచుకుంటే ప్రజలు ఇప్పటికీ భయపడుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు.అధికారం కోల్పోయినా జగన్.. వైసీపీనేతల తీరు మారలేదని, తనకు ఓట్లేసిన 39 శాతం ప్రజలు కూడా ఛీకొట్టేలా ఆయన వ్యవహారశైలి ఉందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ ఇదే వైఖరితో ఉంటే వచ్చే ఎన్నికల్లో పులివెందులలో కూడా గెలవలేడన్నారు.చంద్రబాబు, రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నారు. చంద్రబాబు విశ్వసనీయత, అనుభవం వల్లే రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి బలమైన పునాది వేస్తున్నారని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం త్వరలోనే అమలు చేయనుందన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలుచేయాలన్న లోకేశ్ నిర్ణయంపై జాతీయరాజయకీయాల్లో చర్చ మొదలైందని, కేంద్రం త్వరలోనే మహిళా రిజర్వేషన్, జమిలీ ఎన్నికల బిల్లుల ఆమోదానికి మార్గాన్ని సుగమం చేయబోతోందని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్ర యువత ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని, తమకాళ్లపై తాము నిలబడే ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ పెంట్యాల శేషయ్య, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నేతలు షేక్ మస్తాన్ వలి, కొత్త కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, ఈవూరి బ్రహ్మానందం, మురకొండ మల్లిబాబు, అమరా రమాదేవి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నజీరునిస్సా బేగం, టీడీపీ నాయకులు మాధవ్ సింగ్, అనితా, పూర్ణ, బాలాజీ, బండారు రాఘవ, లక్ష్మీ, తాళ్లూరి సాంబశివరావు, నాగభైరు ఆంజనేయులు, నాగబైరు శివరాం, దండ శ్రీనివాసరావు, మువ్వా శివ, గాలి బుచ్చయ్య, షేక్ హుస్సేన్, కిషోర్, అప్పాపురం నాయకులు నెల్లూరి హరిబాబు, నాయుడు జగదీశ్, నాయుడు అయోధ్య, గొట్టిపాటి రామారావు, షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శివయ్యను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ..

విజేత గణపవరం : చిలకలూరిపేట నియోజకవర్గం, గణపవరం గ్రామానికి చెందిన బూత్ కన్వీనర్ అనిశెట్టి అచ్యుతరావు తండ్రి సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు అనిశెట్టి శివయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా, ఈరోజు గ్రామంలోని వారింటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని, వారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు..

రాధాకృష్ణమూర్తి ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు..

విజేత గణపవరం : చిలకలూరిపేట నియోజకవర్గం, గణపవరం గ్రామానికి చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామచర్ల రాధాకృష్ణమూర్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా, గ్రామంలోని వారింటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని, వారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ..

పేదలకు ఆసరా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి : ప్రతినెలా ఒకటవ తేదీన తెల్లవారు జామున నుంచి ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు ఆసరాగా ఉంటున్నాయని టిడిపి మండల ఉపాధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్ అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ పిలుపుమేరకు సోమవారం జంగారెడ్డిగూడెం మండలం అక్కంపేట గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్ల కోసం ఇంత డబ్బులు ఇవ్వట్లేదు అని అన్నారు.ఇది పేదల కోసం ఆలోచించే మంచి ప్రభుత్వం అని ప్రజా ప్రభుత్వం అని అన్నారు.కార్యక్రమంలో శ్రీనివాసపురం పిఎసిఎస్ అధ్యక్షులు గంధం గోపాలకృష్ణ మరియు గ్రామ పార్టీ అధ్యక్షుడు తారిపిరెడ్డి రామకృష్ణ,బిజెపి నాయకులు దోరేపల్లి సత్యనారాయణ, బూత్ ఇంచార్జ్ గొల్లమందల కేశవరావు, సెక్రటరీ మోతే సిద్ధారావు,ఇర్రి రఘురాం, గంధం అశోక్,వింజమూరి ప్రభాకర్, నులకని శ్రీనివాస్,సీనియర్ టిడిపి నాయకులు నులకని దుర్గారావు తదితరులు

సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు.. తోట సీతారామలక్ష్మి..

విజేత, భీమవరం; ఏపీలోని ఎన్డీఏ కుటమీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి పేద ప్రజల సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ రానున్న కాలంలో ఏపీని అగ్రభాగంలో నిలబెట్టడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా భీమవరం పట్టణం గునుపూడి నల్లంవారి తోటలో తోట సీతారామలక్ష్మి అధికారులు టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ల పంపిణీ చేశారు. టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ వితంతువులకు జూన్ మూడో వారం నుండి దరఖాస్తులు స్వీకరించుటకు కుటమీ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని త్వరలోనే వితంతువులకు పెన్షన్లు మంజూరు అవుతాయన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వైసిపి పాలనవల్ల గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను సరిచేస్తూ రాష్ట్రంలో నూతన భారీ పరిశ్రమలు, వాణిజ్య వ్యాపారాలను ప్రోత్సహిస్తూ అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడగట్టుకుంటున్న కూటమి ప్రభుత్వంపై గొడ్డలి పార్టీ అసత్య ప్రచారాలను చేస్తూ డీఎస్సీ టీచర్స్ ఉద్యోగాల నియామకాలపై విష ప్రచారాలు చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ఏపీ కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యంతో వ్యవహరించినందువల్ల కుటమీ ప్రభుత్వం ఖజానా ఖాళీగా ఉన్న ప్రతి నెల 1వ తేదీన పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామన్నారు. భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ భీమవరం నియోజవర్గ టిడిపి కార్యాలయం లోని ప్రజాదర్బార్ లో దరఖాస్తు చేసుకున్న నూతన పెన్షన్ పెన్షన్ దారులకు వారి సచివాలయాల ద్వారా అన్ని రకాల పెన్షన్లు మంజూరు చేయటానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జ్ సామన శేషగిరి టిడిపి అంగన్వాడీ డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మేరగాని నారాయణమ్మ రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండి షబీనా తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ నాగబాబు పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు క్లస్టర్ ఇంచార్జ్ నేదునూరి గంగాధర్ తిలక్ బూత్ ఇంచార్జ్లు చింతాడ శ్రీనివాస్ శిలం శివకుమార్ యూనిట్ బూత్ కన్వీనర్లు వార్డు కమిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉప్పరపాలెం శివారులో జూదరుల అరెస్ట్ ఆరుగురు పట్టివేత..

- రూ.3,200 స్వాధీనం అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి : ఎస్సై శివరామకృష్ణ

విజేత ఉప్పరపాలెం : ఎడ్లపాడు మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న జూదం తావులపై సోమవారం పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు.ఈ దాడిలో జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం... ఉప్పరపాలెం గ్రామ శివారు ప్రాంతంలో కొందరు వ్యక్తులు చేరి జూదం ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎడ్లపాడు పోలీసులు సదురు ప్రాంతంపై నిఘా పెట్టారు. పక్కా ప్రణాళికతో దాడి చేసి,జూదమాడుతున్న ఆరుగురినిపట్టుకున్నారు. వారి వద్ద నుండి జూదానికిఉపయోగిస్తున్న రూ. 3,200/- నగదును, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.ఈ సందర్భంగా ఎడ్లపాడు ఎస్సై శివరామకృష్ణ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా సహించేది లేదని,అసాంఘిక పనులకు దూరంగా ఉండాలనిహెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా జూదం, బెట్టింగులు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని ఎస్సై స్పష్టం చేశారు.

మెగా డీఎస్సీ పేరుతో కూటమి ప్రభుత్వం దగా..

భీమవరం అంబేడ్కర్ సెంటర్ లో వైఎస్సార్ సిపి యువజన విభాగం నిరసన

విజేత, భీమవరం ; కూటమి ప్రభుత్వం నిర్వహించిన దగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను బర్తరఫ్ చేయాలని వైఎస్సార్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చిగురుపాటి సందీప్ డిమాండ్ చేశారు. భీమవరం అంబేడ్కర్ సెంటర్ లో సోమవారం కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా వైఎస్సార్ సిపి యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాల యంలో వినతిపత్రాన్ని అందించారు. సందీప్ మాట్లాడుతూ మెగా డిఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతనికూటమి ప్రభుత్వం దగా చేస్తుందన్నారు. మెగా డీఎస్సీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిరు ద్యోగ యువత ఆశలను అణగ దొక్కుతోందని, డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని హెచ్చరించారు. మెగా డీఎస్సీ పేరుతో రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులను చంద్రబాబు ఘోరంగా వంచించాడన్నారు. భీమవరం, నరసాపురం, తణుకు, ఉండి, ఆచంట నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు దాయం ప్రకాష్, చినీమిల్లి చందు, కొత్తపల్లి చరణ్, సుబ్బు, సునీల్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవా రాజేష్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ద్వారంపూడి ప్రేమ్ కిరణ్ రెడ్డి, గాదిరాజు రామరాజు, గుంటి ప్రభు, పెనుమాల సురేష్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సత్కారాలు

విజేత. గోపాలపురం : దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో ఉన్న సెయింట్ జాన్ లూథరన్ దేవాలయంలో ఆదివారం నాడు రెవరెండ్ ఫాదర్ టి రంజిత్ కుమార్. సంఘ పెద్దలు ఆధ్వర్యంలో పదవ తరగతి. ఇంటర్. ఇంజనీరింగ్ విద్యలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన పల్లికొండ వినీలా జాస్మిన్ జాస్మిన్. కొడమంచిలి లాస్య దున్న నీరజ్. సాత్విక లను సాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ డెలిగేట్ జి కరుణాకర్ రావు. జి బెనర్జీ. రాజ్ కుమార్. పి ఇజ్రాయిల్ రాజు. పి రామకృష్ణంరాజు. కురిసేటి శివ శంకర్ మాస్టారు. ఎం భాస్కర్ కుమార్. సంఘ కాపరి టి రంజిత్ కుమార్. మహిళ సంఘ సభ్యులు. యూత్ సభ్యులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి అర్జీని పరిశీలించి నిర్ణీత గడువులోగా సత్వరమే పరిష్కరించాలి - కలెక్టర్ మహేష్

విజేత ,అమలాపురం ప్రతినిధి,. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియా దేవి, డీఆర్ఓ వి. సుబ్బారావు, అమలాపురం ఆర్డీఓ జి. మమ్మీలు పాల్గొని, అర్జీదా రుల నుండి వివిధ సమ స్యలపై సుమారుగా 185 వినతులను స్వీకరించారు. అనంతరం. జిల్లా కలె క్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక తో పాటు రెవెన్యూ క్లినిక్ల ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాల న్నారు.ప్రజల నుండి అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధి కారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాల న్నారు.దరఖాస్తుదారులతో స్వయంగా మాట్లాడి, నిర్ణీత గడువులోగా సత్వర పరిష్కారం చూపాలన్నా రు. అర్జీదారులు కార్యాల యాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారికి పూర్తి సంతృప్తి కలిగేలా నాణ్యమైన ముగింపు పలకాలన్నారు ఏదైనా సాంకేతిక లేదా చట్టపర మైన కారణాల వల్ల ఫిర్యా దు పరిష్కారం సాధ్యం కాకపోతే, అందుకు గల స్పష్టమైన కారణాలను వివరిస్తూ లబ్ధిదారులకు అర్థమయ్యే రీతిలో ఎండా ర్స్‌మెంట్' ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహిం చినా సహించేది లేదని, ఆలస్యం జరిగితే సంబం ధిత అధికారులపై శాఖా పరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరిం చారు.ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా సుపరిపాలనను ప్రజలకు చేరువ చేయాలని. ప్రజలకు ప్రభు త్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రతి సోమవారం జిల్లా స్థాయి లో ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రణాళికాయుతమైన చొరవ చూపాలని స్పష్టం చేశారు,.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ మోసపూరిత మద్దతు ధరలపై రైతు సంఘం నిరసన..

- **వరికి 0.72 పైసలు, మొక్కజొన్నకు 0.10 పైసలు మాత్రమే పెంపు దారుణం..**
- **స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి..**
- **ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్..**

విజేత,నూజివీడు ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి 14 రకాల పంటలకు ప్రకటించిన మద్దతు ధరలు మోసపూరితమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.సోమవారం నూజివీడులోని చిన గాంధీ బొమ్మ సెంటర్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్రం ప్రకటించిన మోసపూరిత మద్దతు ధరలకు వ్యతిరేకంగా కేంద్ర ఉత్తర్వులను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, రైతులు కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,మామిడి రైతులను ఆదుకోవాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టి కేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పండించిన ఏ ఒక్క పంటకు కనీసం మద్దతు ధరలు అమలు కావడం లేదన్నారు.2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రకటించిన మద్దతు ధరలు ఉత్పత్తి ఖర్చులు కంటే తక్కువగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కజొన్నకు కిలోకు 0.10 పైసలు, ధాన్యానికి కిలోకు రూ.0.72 పైసలు మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నారని, సాగు ఖర్చు మాత్రం విపరీతంగా పెంచి వేశారన్నారు. పెట్రోల్,డీజిల్ పై లీటరుకు రూ.10 లకు పైగాను, ఎరువులు పై కిలోకు రూ.10 నుండి రూ.15 లకు పెంచారని, ఈ ధరలు మరింత పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వమే చెబుతున్నదని అన్నారు. దీనివలన వ్యవసాయ సంక్షోభం పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని కోరారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. నష్టపోతున్న మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.రాజు రైతుల ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో చిమట శ్రీనివాసరావు, ఎం.నరేష్, కె. శ్రీనివాసరావు, ఎస్.కే.భాషా, కె.శామ్యూల్, ఆర్. ప్రసాద్, ఎ. వసంతరావు, పి.సోమనాద్రి తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్, లాప్రోస్కోపిక్ సాంకేతికతతో కాలేయ మార్పిడి సేవలు

- **మలక్ పేట్ యశోద ఆస్పత్రిలో అధునాతన కాలేయ మార్పిడి విభాగం ప్రారంభం..డా లలిత్ కుమార్ రెడ్డి....**
- **ప్రతి నెల మొదటి సోమవారం భీమవరంలోని వినయ్ ఈఎన్టీ ఆస్పత్రిలో వైద్య సేవలు....**

విజేత, భీమవరం ; రోబోటిక్, లాప్రోస్కోపిక్ సాంకేతికత తో కాలేయ మార్పిడి (లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్) విభాగం సేవలను హైదరాబాద్ లోని మలక్ పేట్ యశోద ఆస్పత్రిలో ప్రారంభించినట్లు ప్రముఖ కాలేయ మార్పిడి శస్త్రచికిత్స నిపుణుడు డా లలిత్ కుమార్ రెడ్డి కాశీతాల తెలిపారు. సోమవారం భీమవరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల రోగులకు అత్యాధునిక కాలేయ వైద్య సేవలు అందించడమే ఈ విభాగం ప్రధాన లక్ష్యమన్నారు. కాలేయ సిరోసిస్, ఆకస్మిక కాలేయ వైఫల్యం, కాలేయ క్యాన్సర్, మెటబాలిక్ లివర్ వ్యాధులు,వైరల్ హెపటైటిస్ వంటి సంక్లిష్ట కాలేయ సమస్యలకు ఈ విభాగంలో సమగ్ర చికిత్స అందించనున్నట్లు తెలిపారు. కాలేయ మార్పిడి అవసరమయ్యే రోగులకు ప్రీ- ట్రాన్స్ ప్లాంట్ మూల్యాంకనం, దాతల పరీక్షలు, కాలేయ మార్పిడి శస్త్రచికిత్స, శస్త్రచికిత్స అనంతర అత్యవసర సంరక్షణ, దీర్ఘకాలిక ఫాలోఅప్సేవలను ఒకే వేదికపై అందిం చనున్నట్లు చెప్పారు. అంతిమ దశ కాలేయ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సకాలంలో నిపుణుల వైద్యం అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. సాక్ష్యాధారఆధారిత, రోగి - కేంద్రిత కాలేయ వైద్యం అందిం చాలనే యశోద ఆస్పత్రుల నిబద్ధతకు ఈవిభాగంనిదర్శనమన్నారు.అత్యాధునిక రోబోటిక్,లాప్రోస్కోపిక్ సాంకేతికత అందుబాటులో ఉండటం వల్ల ఎంపిక చేసిన కాలేయ మార్పిడి దాతల శస్త్ర చికిత్సలను తక్కువ కోతలతో నిర్వహించగలుగుతున్నా మని అన్నారు. దీంతో శస్త్రచికిత్స వల్ల కలిగే ఇబ్బందులు తగ్గడంతో పాటు నొప్పి తగ్గడం ఆస్పత్రిలో ఉండే రోజుల సంఖ్య తగ్గడం,రోగులు త్వరగా కోలుకోవడం వంటి ప్రయోజ నాలు లభిస్తున్నాయన్నారు.ప్రతినెల భీమవరంలో వైద్య సేవలుప్రతి నెల మొదటి సోమవారం భీమవరంలోని వినయ్ ఈ ఎన్టీ ఆస్పత్రిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటూ కాలేయ, జీర్ణాశయ సంబంధిత ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని డా లలిత్ కుమార్ రెడ్డి తెలిపారు. యశోద ఆస్పత్రుల ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ నల్లం బాల వీరభద్ర, సీనియర్ మార్కె టింగ్ ఎగ్జిక్యూటివ్ స్వామి తదిత రులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన వినోద తరగతులకు ముఖ్య అతిథిగా సోమవారం ఉపాధ్యాయులు మామిడి రాము విచ్చేశారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ విద్యార్థులు గురువుల యందు భక్తిని అలవర్చుకోవాలని అన్నారు.అనంతరం పిల్లల మేదస్సును పెంచే ఆటలను,చిత్రలేఖనం తరగతులను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తృతీయ శ్రేణి గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

- పల్నాడు జిల్లా డీఆర్వోకు ఎమ్మార్పీఎస్ వినతిపత్రం

విజేత పల్నాడు జిల్లా పల్నాడు జిల్లా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో గౌరవ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) కి ఎమ్మార్పీఎస్ నాయకులు ఈరోజు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు దళిత క్రైస్తవులుగా, దళిత సిక్కులుగా, దళిత బౌద్ధులుగా లేదా దళిత ముస్లింలుగా మారితే వారికున్న ఎస్సీ హోదా రద్దవుతుందనే నిబంధనను మార్చాలని డిమాండ్ చేశారు. 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులకు వ్యతిరేకంగా, భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పించేలా భారతీయ జనతా పార్టీ పార్లమెంట్‌లో నూతన చట్టాన్ని తీసుకురావాలని ఆయన ప్రధానంగా డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం ప్రకారం దేశ పౌరులకు ఆర్టికల్ 25 ద్వారా లభించిన మత స్వేచ్ఛ హక్కును ఇవాళ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని ఆయన ఆరోపించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 14 నుండి ఆర్టికల్ 25 వరకు గల ప్రాథమిక హక్కులకు (ఫండమెంటల్ రైట్స్) భంగం కలిగిస్తున్న భారతీయ జనతా పార్టీకి, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఉన్న మాల, మాదిగలు, దళిత క్రైస్తవులు తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గుండాల నగేష్ మాదిగ, జిల్లా ఇన్చార్జ్ రెడ్డిబోయిన ప్రసన్నకుమార్ మాదిగ, బహుజన సమాజ్ పార్టీ (BSP) సీనియర్ నాయకులు వేల్పుల రాంబాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జమ్మలమడుగు విజయ్ కుమార్ మాదిగ, మొండితోక వెంకట్రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలలో హాజరు శాతం పెంచేందుకు కృషి చేస్తా

- ఎంఈఓ 2 ఐ. సూర్యనారాయణ

విజేత. గోపాలపురం : దేవరపల్లి మండల విద్యాశాఖలో కాకినాడ ఆర్ జె డి ఆదేశాల మేరకు దేవరపల్లి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం పనిచేస్తున్న ఐ సూర్యనారాయణ ఎం. ఇ. ఒ- 2 గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-1 కస్సే భారత రాజు వివిధ ఉపాధ్యాయ సంఘాలైన యు. టి. ఎఫ్, ఏ పి టి ఎఫ్, ఎస్. టి.యు సంఘాల ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఎన్రోల్మెంట్ పెంచేలా కృషి చేస్తున్నామని, డ్రాప్ అవుట్ లేకుండా చర్యలు చేపడతామని. ఆయన తెలియజేశారు

తూర్పుగోదావరి పోలీస్ పి జి ఆర్ ఎస్ లో 29 ఫిర్యాదులు

విజేత, రాజమండ్రి ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఎస్పీ ఉత్తర్వులు ఇచ్చారు. పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 29 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు.

నారాయణరావును సన్మానించిన శ్రీ భద్రకాళీ టైల్స్ సంఘం సభ్యులు

విజేత,పాయకరావుపేట రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక "శ్రమశక్తి అవార్డు" అందుకున్న తుని–పాయకరావుపేట శ్రీ సాయి శ్యామల తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణ రావును శ్రీ భద్రకాళీ టైల్స్, మార్బుల్, గ్రానైట్ వర్కర్స్ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వెలగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు దాసరి విజయ్, కార్యదర్శి వనమల రాంబాబు, ట్రెజరర్ గర్లంక శివ తదితరులు నారాయణరావుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో పొనగంటి నాని, సాదు దుర్గ ప్రసాద్, దోరబాబు, రమేష్, కోటి, శివ తదితర సభ్యులు పాల్గొన్నారు.

శక్తి యాప్, పోక్సో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్ఐ క్రాంతికుమార్

విజేత, ఏలూరు: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో మహిళలు, బాలికల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగం మరియు పోక్సో చట్టం ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికలు అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్‌ను ఉపయోగించి వెంటనే పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు. చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడుల నివారణకు పోక్సో చట్టం కఠినంగా అమలులో ఉందని, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ, అనుమానాస్పద ఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, విద్యార్థులు పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ప్రజాసంఘాల ఆఫీస్ నందు లేబర్ ఆఫీసర్ లలిత కుమారి ఈ శ్రమ కార్డు గురించి కార్మికులకు సూచన

విజేత, జీలుగుమిల్లి : సోమవారం ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని ప్రజాసంఘాల ఆఫీసు నందు పోలవరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ లలిత కుమారి మాట్లాడుతూ మండలంలోని భవన నిర్మాణ కార్మికులందరూ తమ పేర్లను సంక్షేమ బోర్డులో నమోదు చేయించుకోవాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పొందాలని ప్రధాన మంత్రి శ్రమ యోగి మనేధన్ పథకం చేయించుకోవాలని ప్రతి కార్మికుడు ఈ శ్రమ కార్డు చేయించుకోవాలని ప్రభుత్వం అమలు చేస్తున్న భవన నిర్మాణ కార్మికుల కు స్కీములు పెళ్ళికానుక 20,000 ప్రసవ కానుక 20 వేల రూపాయలు సహజ మరణం 60 వేల రూపాయలు మట్టి ఖర్చులు సహాయం 20 వేల రూపాయలు ఈ స్కీములో అమలు అవుతున్నది మండలంలోని భవన నిర్మాణ కార్మికులందరూ పైన తెలిపిన ఈ స్కీములు పొందాలని సంక్షేమ బోర్డులో ప్రతి కార్మికుడు సభ్యులుగా చేరాలని సంక్షేమ పట్ల కార్డు ఉన్న ప్రతి కార్మికుడు రెవిన్యూల్ చేయించుకోవాలని కార్డు లేని వారు కొత్త కార్డు అప్లై చేసుకోవాలని పిలుపునిచ్చారు జీలుగుమిల్లి బిల్డింగ్ వర్కర్స్ మండల ప్రెసిడెంట్ చిట్టి బొమ్మ కొండలరావు మాట్లాడుతూ జీలుగుమిల్లి మండలంలో వివిధ వృత్తుల్లో సుమారు వెయ్యి మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని వీరందరినీ సంక్షేమ బోర్డులో చేరాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కుక్కునూరు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు షేక్ సలీం వలి జీలుగుమిల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాలకొల్లు శ్రీను కొత్తపల్లి బాబి దొంత బయన్న ములగలంపల్లి యూనియన్ ప్రెసిడెంట్ పల్లంటి రాంబాబు లక్ష్మీపురం జై భీమ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రెసిడెంట్ బర్రే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

పి జి ఆర్ ఎస్ లో ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కారమే లక్ష్యం

విజేత, గుంటూరు ప్రతినిధి: గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించబడే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడమే లక్ష్యం అని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. గుంటూరు జిల్లా పోలీసులు ద్వారా ప్రజలు స్వేచ్ఛగా తమ వినతులు, ఫిర్యాదులను గుంటూరు జిల్లా ఎస్పీ కి గానీ, ఇతర జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు గానీ నేరుగా తెలియజేయవచ్చని ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ప్రజల ఫిర్యాదులను సత్వరంగా, సంతృప్తికరంగా పరిష్కరించడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి ఫిర్యాదుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని, ప్రజల సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందించాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు.గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ పాల్గొని, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో ఇతర జిల్లా పోలీస్ అధికారులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో మొత్తం 160 ఫిర్యాదులు స్వీకరించబడినట్లు ఎస్పీ తెలిపారు. వీటిలో ఆర్థిక అంశాలు, గొడవలు, బెదిరింపులు, కుటుంబ తగాదాలు, వివిధ రకాల మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లు వెల్లడించారు.స్వీకరించిన ఫిర్యాదులను ఆన్లైన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు పరిష్కరించిన వెంటనే సంబంధిత ఫిర్యాదుదారులకు సమాచారం అందించి, వారి ధృవీకరణ తీసుకోవాలని, ఫిర్యాదుదారులకు తెలియకుండా ఏ ఫిర్యాదును కూడా ఆన్లైన్‌లో మూసివేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించిన అనంతరమే పరిష్కరించాలని, పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదులు మళ్లీ పునరావృతం కాకుండా సమగ్ర చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.వి. రమణమూర్తి , డీఎస్పీలు అబ్దుల్ అజీజ్, (ఈస్ట్), శ్రీనివాస్ రెడ్డి (మహిళా పోలీస్ స్టేషన్), సిసిఎస్ డిఎస్పీ మధు సూదన్ రావు, పి జి ఆర్ ఎస్ సీఐ బిలాలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

దాంపత్య జీవితంలో మరెన్నో వసంతాలు చూడాలని ఆకాంక్షించిన డా. గంటా త్రిమూర్తులు

విజేత,భీమవరం : రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) – సత్యవాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి నివాసంలో కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ డా. గంటా త్రిమూర్తులు, నాగలక్ష్మి దంపతులు శాలువా కప్పి గజమాలతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి వెంకటేశ్వరావు, కొప్పినీడి శ్రీనివాస్, యలమంచిలి శ్రీనివాసరావు, కాపా అమర్ బాబు, విన్నకోట వినాయక్ బాబు తదితరులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు

జె.ఇ.ఇ. అడ్వాన్స్ 2026 - భీమవరం తిరుమల విద్యార్థుల ర్యాంకుల విజయభేరి

విజేత,భీమవరం : కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన జె.ఇ.ఇ. అడ్వాన్స్ 2026 పరీక్షలలో భీమవరం తిరుమల విద్యా సంస్థల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను కనపరిచారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియచేసారు.నేడు జె.ఇ.ఇ. అడ్వాన్స్ ఫలితాలు విడుదల కాగా, అందులో వివిధ కేటగీరిలలో బి.కౌషల్ ఆల్ ఇండియా 2వ ర్యాంకు అలాగే ఎన్. కరుణ సాహితి – 151 వ ర్యాంకు, పి. మోహిత్ కృష్ణ సాయి 188వ ర్యాంకు, సి.హెచ్. ధనుంజయ బాలాజి 202 వ ర్యాంకు, పి. వర్షిత్ 222 వ ర్యాంకు, ఇ. రోహిత్ కుమార్ – 286 వ ర్యాంకు, జి. రోషిత్ – 337 వ ర్యాంకు,సి.హెచ్. బి.ఎన్.ఎన్. సాత్విక్– 500వ ర్యాంకు, జి. మోనిషా– 632వ ర్యాంకుమరియు పి.నరసింహ వర్మ – 858 వ ర్యాంకు సాధించారని తెలియజేసారు.అల్ ఇండియా 500 లోపు ర్యాంకులు సాధించిన వారు 8 గురు,1000 లోపు10మంది,1500 లోపు15 మంది, 3000 లోపు 27 మంది, 5000 లోపు 46 మంది,10000 లోపు 64 మంది విద్యార్థులు ర్యాంకులు సాధిం చారని తెలియజేస్తూ,సుమారు 60 మంది పైగా విద్యార్థులు కేవలం భీమవరం బ్రాంచ్ నుండే ఐ.ఐ.టి. కళాశాలలో అడ్మిషన్లు సాధించరని సంస్థ డైరెక్టర్స్ జి. సతీష్ బాబు,ఎన్. సాయిరాజు మరియు పి. శ్రీనివాస వర్మ తెలియజేసారు.ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు మరియు సహకరించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ధన్య వాదాలు తెలియచేసారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి నూతన ప్రాణాలికను సిద్ధం చేయండి ,ఎమ్మెల్యే ఆనందరావు

విజేత, అమలాపురం ప్రతినిధి : అమలాపురం మున్సిపాలిటీ పరిధిలోని దళిత కాలనీలను ఎమ్మెల్యే ఆనందరావు. సోమవారం సుడిగాలి పర్యటన చేశారుస్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నివాసితులు మంచినీరు, విద్యుత్ సరఫరా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే ఆనందరావు, గత ఐదేళ్లుగా అమలాపురం మున్సిపాలిటీ వైసీపీ పాలనలో ఉండటంతో సరైన ప్రణాళికలు లేకపోవడం వల్లే ప్రస్తుతం మంచినీటి సమస్య తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోటి లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం ఉంటేనే పట్టణానికి సమర్థవంతమైన తాగునీటి సరఫరా సాధ్యమవుతుందని, అయితే కేవలం 40 లక్షల లీటర్ల సామర్థ్యంతో చేపట్టిన గత ప్రభుత్వ ప్రణాళిక కారణంగానే ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు,నీటి శుద్ధి యూనిట్లు, సంపులు, పైప్‌లైన్ లీకులు . తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి నూతన ప్రణాళిక రూపొందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నీటి సరఫరా అందని వార్డులు, వీధుల్లో తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలని సూచించారు.మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారంతో నీటి శుద్ధి యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేస్తున్నామని, అమలాపురంలోని ప్రతి ప్రాంతానికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తన విజ్ఞప్తికి స్పందించిన మంత్రి నారాయణ అమలాపురం పచ్చి రూ.1 కోటి నిధులు మంజూరు చేశారని తెలిపారు.అలాగే డంపింగ్ యార్డు స్థల కేటాయింపు అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. అమలాపురంలో డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే ఆనందరావు స్పష్టం చేశారు.మంత్రి నారాయణ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు

పెంచిన పెట్రోల్,డీజిల్ రేట్లు తగ్గించాలి..

- వామపక్షాల డిమాండ్..

విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి: కేజీ బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న గ్యాస్ లో సగం గ్యాస్ ను రాష్ట్రాన్ని కేటాయించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశారు.పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధర తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార ఆందోళన చేయాలని వామపక్ష పార్టీల పిలుపు మేరకు సోమవారం జంగారెడ్డిగూడెం ధర్మన్న స్వారక భవనంలో వామపక్ష పార్టీల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కెవి రమణ సిపిఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు, సిపిఎం పట్టణ నాయకులు వంగా గోపి,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం సముద్రాల సుందరావులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యుద్ధం బూచిని చూపించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి వేసింది పెట్రోలు డీజిల్ ధరలు పెంచడం వలన నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి అని, నాలుగు ధాపాలు గా పెట్రోల్ డీజిల్ లీటర్ కు ఎనిమిది రూపాయలు చొప్పున ధరలు పెంచడం వలన రవాణా చార్జీలు పెరుగుతాయని సరుకు ఉత్పత్తి ఖర్చు పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిని ఉపాధి అవకాశాలు వేగంగా పడిపోతున్నాయని అన్నారు.అదేవిధంగా వాణిజ్య గ్యాస్ ఒకేసారి 1000 రూపాయలు పెంచడం వల్ల చిన్న చిన్న వ్యాపారస్తులు దివాలా తీసి ఎలా బతకాలో తెలియని అగమ్య గోచరంలో ఉన్నారు యుద్ధం పేరు చెప్పి కేంద్రం దేశ ప్రజలను ముమ్మాటికి మోసం చేయడమేనని విమర్శించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి మిత్ర దేశంగా ఉన్న ఆనాటి సోవియట్ యూనియన్ నేడు రష్యా అంతర్జాతీయ మార్కెట్ కంటే పెట్రోలియం ఉత్పత్తులు 30 శాతం తక్కువగా మనకు సరఫరా చేస్తున్నది,అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత ప్రధానమంత్రి మోడీని భారతదేశాన్ని బెదిరించగానే రష్యా సరఫరా చేసే పెట్రోలియం ముత్పత్తుల ను నిలుపుదల చేసి ఎక్కువ రేటుకి అమెరికా ద్వారా దిగుమతి చేసుకోవడం వల్ల ఈ రేట్లు పెరుగుతున్నాయి అని పేర్కొన్నారు. అమెరికా సామ్రాజ్యవాధాన్ని వ్యతిరేకిస్తూ రష్యా ఇరాన్ వద్ద పెట్రోలియం ఉత్పత్తులు గ్యాస్ కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కృష్ణ గోదావరి బేసిషన్ లో మనకు ఉత్పత్తి అవుతున్న గ్యాస్ ను అంబానీ లాంటి ప్రైవేటు కాంట్రాక్టర్లు అప్పగించి ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారు, అందుకని ఆ గ్యాస్లో 50 శాతం మన రాష్ట్రానికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారం రోజులపాటు జరిగే ప్రచార ఆందోళన కార్యక్రమం 9వ తారీకు జరిగే దర్శనం కార్యక్రమాలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మాబూ సుభాని,సిపిఐ నాయకులు గడ్డం సుభాని, చంద్రన్న వర్గం నాయకులు బోడి ఏసు పాదం, కె సుందర్ రావు, పిఓడబ్ల్యూ నాయకురాలు కే రామలక్షి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు భరోసాగా వైసీపీ నేత ముదునూరి

విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు సోమవారం ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి,ధర్మవరం గ్రామాల్లో పర్యటించి ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఒమ్మంగి గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన ఓరుగంటి సత్యనారాయణ (దొర) కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళీకృష్ణంరాజు వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన అర్జంపూడి చంటిబ్బాయి భార్య వరాలమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అలాగే ధర్మవరం గ్రామంలో సర్పంచ్ బెంతుకుర్తి సుశీల భర్త,వైఎస్సార్‌సీపీ నేత బెంతుకుర్తి అబ్బాయి మృతి పట్ల సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ పార్టీ తరపున అండదండలు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గంటా గంగబాబు,ముమ్మిడి వీరబాబు,తోలేటి శేఖర్,గంటా లచ్చబాబు (బుజ్జి), సుంకర తమ్మారావు,గంటా చిట్టిబాబు,నార్లంక వెంకన్నబాబు,దారా నూకరాజు,మిత్తన వీరబాబు,సుంకర రాంబాబు, అర్జంపూడి రాంబాబు,వారా బాలరాజు,కోలా తాతబాబు, జువ్వల దొరబాబు,దాడి పుత్తయ్య,రాపా అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

దిన్నిపల్లి లో విషాదం

- గొర్రెల కాపరి మృతి

విజేత రామసముద్రం : రామసముద్రం మండలం దిన్నిపల్లి గ్రామానికి చెందిన గుర్రప్పగారి నారాయణ (60) సోమవారం ఉదయం పొలం వద్ద గొర్రెలు మేపేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఆయనకు అకస్మాత్తుగా తీవ్ర ఛాతినొప్పి రావడంతో కుప్పకూలిపోయాడు. భార్య సమాచారం మేరకు 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబానికి అండగా ఉన్న నారాయణ ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. భర్త మృతితో భార్య, కుమార్తె కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామస్తులు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

నటనకు ప్రతిరూపం సూపర్ స్టార్ కృష్ణ

- తెలుగు సినిమాపై కృష్ణ ముద్ర చెదిరిపోని స్వప్నం భీమవరం సూపర్ స్టార్ కృష్ణ..



విజేత, భీమవరం : నటనకు ప్రతిరూపం సూపర్ స్టార్ కృష్ణఅని, కోట్లాది మంది అభిమానుల మనసుల్లో సూపర్ స్టార్ కృష్ణ చెరగని ముద్ర వేసుకున్నారని కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రాయ ప్రోలు శ్రీనివాస మూర్తి అన్నారు. భీమ వరం ప్రభుత్వాస్పత్రి రోడ్డులో పద్మ భూషణ్ సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ విగ్రహం వద్ద కృష్ణ 83వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ సినిమా పరిశ్రమలో కొత్త సాంకేతికతను పరిచయం చేయడంలో కృష్ణ ఎప్పుడూ ముందుండేవారని, ఆయన సాధించిన విజయాలు, ప్రదర్శించిన సాహసాలు నేటికీ ఎంతో మంది నటులకు స్ఫూర్తిని ఇస్తాయన్నారు. తెలుగు ప్రజల అభిమానాన్ని చూరగొన్న మహానటుడిగా కృష్ణ పేరు ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. సినిమా పరిశ్రమ కీర్తిని, పేరు ప్రతిష్టలను యావత్ ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన గొప్ప కథానాయకుడు సూపర్ స్టార్ కృష్ణ ఆని, ఆయన ప్రస్థానం ఎంతో ప్రత్యేకమైనది. విభిన్నమైనదన్నారు. కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు బీహెచ్ సుబ్బరాజు మాట్లాడుతూ అప్పట్లో హలీవుడ్ బ్లాక్ బస్టర్ యాక్షన్ తరహా చిత్రాలను సైతం తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయం చేసిన ఘనత కృష్ణ కి దక్కుతుందని, నటుడిగానే కాకుండా దర్శకుడిగా నిర్మాతగా రాజకీయ నాయకుడిగా మల్టీ టాలెంట్ తో తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ప్రతి అభిమాని గుండెల్లో కృష్ణ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ప్రతి ఏడాది ఈ విగ్రహం వద్ద జయంతి, వర్ధంతి కార్యక్రమాలతోపాటు పలు సేవా కార్యక్రమాలనుచేపడుతున్నామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో బోణం వరప్రసాద్,లక్షి నారాయణ. చిన్న మణి,రాంబాబు,మహేష్, బోస్ వంశీ, భాష, చందు, రాజాధి రాజు, పి శ్రీనివాసరాజు, మోహన్ రావు, రమేష్ ఏసురాజు, మోహన్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు